Licenced to Post without Prepayment (AP/VJ-16/WPP/2012-13)

Hotel D.S.R Paradise

Function Hall
Fully Airconditioned
250 seating capacity
L.E.D lighting Ample car parking
అయ్యప్పగుడి సెంటర్, నెల్లూరు.
ఫోన్ : 2354888, 2308666
సెల్: 8008256888, www.dsrparadise.com

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు స్థాపితం: 1930 జీవప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి

Longest Living Newspaper in Telugu Journalism

సమీక్షైము

సంపుటి: 82 • సంచిక: 17 • 27-4-2012 శుక్రవారం • పేజీలు: 16 • విడి ప్రతి: రూ.5/-

మైత్రి డెంటల్ క్లినిక్
పిప్పిపళ్లకు మరియు విరిగిన పళ్లకు అత్యాధునిక లేజర్‌చికిత్స.
ఎత్తుపళ్లు, వంకరటింకర పళ్లను సరిచేయు చికిత్స.
పళ్లు ఊడిపోయిన వారికి కృత్రిమ దంతాలు అమర్చుట.
డా॥ ఎ. నరేంద్రనాథ్, BDS. డెంటల్ సర్జన్
డా॥ శ్రీమతి ఎ. సునీత, BDS. డెంటల్ సర్జన్
వెంకటరమణ థియేటర్ ఎదురుగా, దర్గామిట్ట, నెల్లూరు.
ఫోన్ : 2341840, 9989100887

నెల్లూరు రాజకీయం మారింది!

పార్లమెంట్ ఉపఎన్నికతో నెల్లూరు జిల్లా రాజకీయ స్వరూపం సమూలంగా మారిపోతున్నది. చిత్ర విచిత్రమైన మార్పులు సంతరించుకొంటున్నది. ఉపఎన్నికల ప్రస్తావన వచ్చిన రోజుకి, నెల్లూరు జిల్లాలో పరిస్థితి వేరు; ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయ్యే నాటికి పరిస్థితి వేరు. రెండింటి మధ్య పోలికే లేదు. ఒకవారం క్రితం నెల్లూరు పార్లమెంట్ సీట్లో పోటీ చేయడానికి కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలకు అభ్యర్థులు కరవు. ఒక్కరంటే ఒక్కరు కూడా ముందుకు రాలేదు. అందుకు కారణం జిల్లాలో జగన్ గాలి చండప్రచండంగా వీస్తున్న దన్న అభిప్రాయం. ఆ నమ్మకంతోనే మేకపాటి రాజమోహన్‌రెడ్డి తన లోక్‌సభ సభ్యత్వాన్ని ఉదారంగా వదలుకొన్నాడు. జగన్ కోసం రాజీనామా గీకి పారేశాడు. మళ్లీ ఎన్నిక జరిగితే, గెలుపు సులభమే కాదు, కడపలో జగన్ వలె తాను కూడా అనూహిత మెజార్టీతో విజయం సాధించి, చరిత్ర సృష్టించవచ్చని ఆశ పడ్డారాయన. ఆనాటికి పరిస్థితి అట్లనే వుండింది.

అయితే కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయడానికి తిక్క

కొరవ 14వ పేజీలో

DIAMOND • GOLD • SILVER
ఫ్యాక్టరీ అవుట్‌లెట్
BIS 916 హాల్‌మార్క్
బంగారు ఆభరణములపై*
తరుగు 6% నుండి!
కూలీ లేదు
వెండి వస్తువులపై*
తరుగు లేదు - కూలీ లేదు
డైమండ్స్ పై 10% తగ్గింపు*
గోల్డ్ ప్యాలెస్
100% BIS 916 హాల్‌మార్క్ షోరూం
ఆచారివీధి, హోటల్ శివం ఎదురుగా, జిల్లా పరిషత్ ఆఫీస్ సెంటర్, నెల్లూరు. ఫోన్ : 2331133, 2327611

మమ్మల్ని ఆదరించిన కస్టమర్ దేవుళ్ళకు, మిత్రులు, శ్రేయోభిలాషులకు
వార్షికోత్సవ శుభాకాంక్షలు.
ఇక ముందు కూడా ఇదే విధంగా ఆదరిస్తారని ఆశిస్తూ...
వార్షికోత్సవ సంబరాలు
వారం! వారం!! 5 వారాలు!!
మొదటి బహుమతి
1 సవర బంగారం
రెండవ బహుమతి
1/2 సవర బంగారం
మూడవ బహుమతి
1/4 సవర బంగారం
వారం వారం బంగారం మీ సొంతం *
ప్రతి రూ.10,000/- కొనుగోలుపై
మూడవ డ్రా: 28-4-2012
నాలుగవ డ్రా: 05-5-2012
ఐదవ డ్రా: 12-5-2012
10 సం॥లుగా బిఐఎస్ హాల్ మార్క్ ఆభరణాలను అందిస్తున్న ఏకైక సంస్థ
Only BIS 916 Hallmark Shoppe
JAIN GOLD
SINCE 1967
A Unit of Jain Silver Palace
Z.P.Office Center,NELLORE ☎: 0861-2319131, 2319132.

ఇంటర్‌లో... కృష్ణచైతన్య
ఫలితాలు చూడటానికి రెండు కళ్లు చాలవు
ఒకే బ్రాంచి ద్వారా.. కళాశాల ప్రారంభం నుంచి
MPC లో 462/470 మార్కులు సాధిస్తున్నాం... MEC లో జిల్లా టాపర్స్‌ను సాధిస్తున్నాం.
MPC: 462/470 UTTEJ 1208123460; 461/470 MADHAN 1208117268; 460/470 SRIHARI 1208118610; 458/470 LASYA 1208119917; 458/470 JAIRAM 1208123881
MPC: 458/470 SUBRAMANYAM 1208117259; 457/470 CHADRAKANTH 1208117269; 456/470 ROJA 1208118250; 456/470 GEERVANI 1208116409; 456/470 PARVEEN 1208117380
MPC: 456/470 RAJASHEKAR 1208117265; 454/470 MOUNIKA 1208117667; 454/470 IMRAN 1208123973; 454/470 MANOJ 1208118750; 452/470 PRAVALLIKA 1208121935
MPC: 451/470 SABIHA 1208117550; 451/470 MANMADHA 1208120889; 449/470 SUKESH 1208123476; 449/470 CHANDRA 1208118206; 449/470 V SUBBAIH 1208119705
MEC: 483/500 HIMABINDHU 1208123313; 472/500 JAHNAVI 1208123288; 470/500 NAVYATHA 1208114619; 467/500 SUCHI JAIN 1208123733; 463/500 SREE TEJA 1208116277
462/500 VENUGOPAL 1208123367; 461/500 THULASI 1208123756; 461/500 RAVEENDRA 1208117955; 460/500 KAVYA 1208123307; 458/500 LAIKHA 1208123725
457 KRISHNA 1208117950; 455 HASMITHA 1208119604; 455 CHAITANYA 1208114615; 454 SIVA KUMAR 1208114591; 453 PREETHI 1208123258
451 MOHISIN 1208114621; 451 SALMA 1208119655; 450 RAJESWARI 1208117495; 449 HARSHITA 1208117495; 447 BHARGAVI 1208117957
కృష్ణచైతన్య
Ph : 9248748122, 16
MPC+IIT/AIEEE/EAMCET
BIPC+NEET
MEC & CEC

మావోల కిడ్నాప్

ఒరిస్సా, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాలలో నక్సల్స్ మరొకసారి తమ విశ్వరూపం ప్రదర్శిస్తున్నారు. ఒరిస్సాలో మొదట ఇద్దరు ఇటలీ విహార యాత్రికులను చెరపట్టారు. ఆ వెంటనే ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని సుక్మా జిల్లా కలెక్టర్ అలెక్స్ పాల్ మీనన్‌ను బంధించారు. ఒరిస్సా కిడ్నాప్ ఉదంతంలో దాదాపు 32 మంది నక్సలైట్లను జైళ్ల నుంచి విడిపించుకొన్నారు. సుక్మా జిల్లా కలెక్టర్‌ను విడిపించాలంటే, ఛత్తీస్‌ఘడ్ జైళ్లలో ప్రగ్గుతున్న వందలాది మంది అమాయక గిరిజనులను వదలి పెట్టాలని షరతు పెడుతున్నారు. కిడ్నాప్‌ల ద్వారా ప్రభుత్వాల మెడలు వంచడం నక్సలైట్లు ఎన్నో ఏళ్లుగా అనుసరిస్తున్న వ్యూహం. ఆ విషయంలో ఎంతో అనుభవం వున్నప్పటికీ ఎప్పటికప్పుడు రాష్ట్ర ప్రభుత్వాలు నక్సల్స్ ఉచ్చులో బిగిసిపోతున్నాయి.

భారతదేశాన్ని అంతర్గతంగా పీడిస్తున్న ప్రధాన సాంఘిక, రాజకీయ సమస్య – నక్సల్స్ విప్లవోద్యమం. భారత దేశం మొత్తం భూభాగంలో 40శాతం వరకు నక్సల్ ప్రభావితంగా వుందని ప్రభుత్వమే ఒప్పుకొంటున్నది. మావోయిస్టు ఉద్యమానికి మూల స్థానంగా వుండిన ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం చంద్రబాబు, వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వాలు సమర్ధంగా వ్యవహరించి, అణిచివేశాయి. తతిమా రాష్ట్రాలలో అది వీలు కావడం లేదు. కేంద్ర హోం శాఖ స్వయంగా జోక్యం చేసుకొని, సైన్యాన్ని రంగంలోకి దింపి, పైలట్ రహిత విమానాలతో అడవులను జల్లెడపట్టి, హెలికాప్టర్ల సాయంతో నిముషాల వ్యవధిలో నక్సల్స్ కదలికలున్న ప్రాంతానికి సైనికులను తరలించి, ఎంతో శ్రమిస్తున్నా నక్సల్స్ ప్రభావాన్ని నిర్మూలించడం ప్రభుత్వాల తరం కావడం లేదు. నక్సల్స్ సమస్యకు కారణం ఏమిటన్న విషయాన్ని అర్ధం చేసుకోవడంలో ప్రభుత్వ నేతల వైఫల్యమే ఇందుకు కారణం. దీన్నొక శాంతిభద్రతల సమస్యగా మాత్రమే పరిగణించి, పోలీసు బలగాలతో ఎదుర్కోవాలని చూడడం మొదటి నుంచి చేస్తున్న తప్పిదం. నక్సల్స్ ఒక ఉద్యమ కార్యకర్తలే తప్ప నేరస్తులు, రౌడీలు, గూండాలు కారు. అటువంటి నేర స్వభావం వున్న వారికి సమాజంలో స్థానం వుండదు. ఆశ్రయం దొరకదు. అందువల్ల పోలీసు బలగంతో అణచివేయవచ్చు. కానీ నక్సల్స్ సమాజంలో ఒక భాగంగా తమ ఉద్యమాన్ని నిర్మించుకొంటూ వస్తున్నారు. ప్రజలతో మమేకమై, వారితో సహజీవనం చేస్తున్నారు. అందువల్ల సమాజం నుంచి వారిని వేరు చేయడం వీలు కావడం లేదు. ఎంతమంది నక్సల్స్‌ను, ఆ ఉద్యమ నేతలను చంపితే అంతకు రెట్టింపు సంఖ్యలో కొత్తవారు ఉద్యమంలో చేరుతున్నారు. నక్సల్స్ ఉద్యమ ఫలితంగానే ఉత్తర తెలంగాణ, ఛత్తీస్‌ఘడ్, ఒరిస్సా వంటి ప్రాంతాలలో నిరుపేద గిరిజనులు నాగరిక సమాజ దోపిడీ నుంచి రక్షణ పొందారన్న నిజాన్ని ఎవరైనా అంగీకరించక తప్పదు.

పేదరికం, సామాజిక వివక్షత, ఆర్థిక దోపిడీ ఎక్కడ వుంటే అక్కడ నక్సల్స్ విప్లవోద్యమం వేళ్లూనుకొంటున్నది. ఆ ఉద్యమాన్ని నిర్మూలించాలంటే మొదటగా ఆ దోపిడీని నిరోధించాలి. ఆ ప్రాంతాలలో నివసించే పేదల జీవితాలను మెరుగు పరచాలి. వారి జీవన ప్రమాణాలు పెంచాలి. కానీ దురదృష్టవశాత్తు మన్మోహన్‌సింగ్ ఆర్థిక సంస్కరణలు ఇందుకు వ్యతిరేకంగా వున్నాయి. బొగ్గు, బాక్సైట్, మాంగనీసు, ముడిఇనుము వంటి విలువైన ఖనిజాల వెలికితీత కోసం బహుళజాతి కంపెనీలను రంగంలోకి దింపి గిరిజనులు నివసించే అటవీ ప్రాంతాలలో ప్రకృతి విధ్వంసానికి పాల్పడుతున్నది ప్రభుత్వం. దానివల్ల లక్షలాది మంది గిరిజనుల జీవితాలు చిద్రమై పోతున్నాయి. సాక్షాత్తు రాహుల్ గాంధీ ఈ ఖనిజ దోపిడీపై గిరిజనులతో కలిసి ఉద్యమం చేపట్టవలసి వచ్చిందంటే, ప్రభుత్వ విధానాలు ఎంత క్రూరంగా వున్నాయో అర్ధం చేసుకోవచ్చు. ఈ దుష్ట విధానాల వల్ల గిరిజనులలో తమ జీవన భద్రతపై అనుమానాలు, భయాలు పెరిగి పోతున్నాయి. వాటిని ఆసరాగా చేసుకొని నక్సల్స్ ఉద్యమం మునుపటి కంటే ఎన్నో రెట్లు అధికంగా ఉవ్వెత్తున ఎగిసి పడుతున్నది. దానికొక సంకేతం – ఇప్పటి వరస కిడ్నాప్ ఉదంతాలు.

నక్సల్స్ సమస్యను గిరిజన జీవితాల కోణంలో నుంచి పరిశీలించి, ఆర్థికపరమైన చర్యల ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిస్తే తప్ప దీనికొక పరిష్కారం దొరకడం దుర్లభం. కానీ దురదృష్టవశాత్తు ఆ నిజాన్ని విస్మరించి నక్సల్స్‌ను చైనా దేశం పెంచి పోషిస్తుందనే ఆరోపణతో ప్రజల దృష్టిని మళ్లించడానికి ప్రయత్నిస్తున్నది కేంద్ర ప్రభుత్వం. పాలకులు సామాజిక వాస్తవికతను అంగీకరించే వరకు ఎంత అణచివేతకు పాల్పడినా నక్సల్స్ విప్లవోద్యమం దేదీప్యమానంగా వృద్ధి చెందుతూనే వుంటుంది. అది తథ్యం.

జమీన్‌రైతు

జనవాక్కు

రక్తదాత గోపీకృష్ణ!

రక్తదానాన్ని ఒక యజ్ఞంగా భావించి ఆ రోజులలోనే 52 ప్రాణాలను కాపాడిన నిస్వార్ధ సంఘసేవకులు కీర్తిశేషులు పెళ్లకూరి గోపీకృష్ణ. మదరాసు గవర్నర్ గోపీకృష్ణలోని సేవాతత్పరతను గుర్తించి గౌరవ మేజిస్ట్రేటుగా నియమించి తమిళనాడుకు ఆహ్వానించారు. రెడ్డి అనే పదాన్ని తన పేరు నుంచి తొలగించుకొన్న గోపీకృష్ణ అప్పట్లో ఓ గర్భవతి ప్రాణాలు కాపాడగా అత్యున్నత అధికారి అయిన ఆమె భర్త 25వేల రూపాయలు కృతజ్ఞతాభావంతో ఇవ్వబోగా సున్నితంగా తిరస్కరించిన ధన్యజీవి. కావలి జవహర్ భారతి కళాశాలలో అకడమిక్ డీన్‌గా వారు పని చేశారు. చివరి రోజులలో ఎవరి ముందూ దేహీ అనక ఆత్మస్థైర్యంతో కాలం గడిపారు. నెల్లూరు రెడ్‌క్రాస్ భవన ప్రాంగణం లేదా కావలి జవహర్‌భారతి కళాశాల ప్రాంగణంలో గోపీకృష్ణగారి కాంస్య విగ్రహాన్ని తయారు చేయించి పెడితే రక్తదాతలకు స్ఫూర్తిదాయకంగా ఉంటుంది.

ప్రొఫెసర్ నాగరాజారావు — హైదరాబాద్

ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్‌ను నియమించాలి!

రాష్ట్రంలో గత మూడేళ్లుగా ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ లేకపోవడం వల్ల దళిత, గిరిజనులపై దాడులు, అఘాయిత్యాలు, అత్యాచారాలు జరిగినప్పుడు వారి పక్షాన మాట్లాడేవారు లేకుండా పోయారు. రాష్ట్రంలో ఎంతోమంది దళిత మేధావులున్నా వీరిలో ఒకరిని ఈ పదవికి ఎంపిక చేయను ప్రభుత్వం మీన మేషాలు లెక్కించడం బాధాకరం.

ఎ.పూర్ణప్రకాష్ — నెల్లూరు

జగన్‌ను తిడితే ఓట్లు రాలవు

వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై విమర్శలు తీవ్రతరం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి, పిసిసి అధ్యక్షుడు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులకు సూచించడం హాస్యాస్పదం. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మరణానంతరం కాంగ్రెస్‌పార్టీ పేద ప్రజల కోసం ఏఏ కార్యక్రమాలు చేపట్టారో ప్రజలకు వివరించి ఓట్లు అడగాల్సింది పోయి వైఎస్ జగన్ అవి నీతిపరుడని ప్రచారం చేస్తే ఓట్లు పడవు. రాష్ట్రంలో త్వరలో జరిగే ఉపఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి బుద్ధిచెప్పి జగన్ అభ్యర్థులను జనం గెలిపించడం ఖాయం.

బి.ఆర్.శాలి — కావలి

కాళ్లనొప్పులు తెప్పించే పథం

ప్రజాపథం కార్యక్రమాన్ని ప్రజలను మళ్లీ మోసపుచ్చడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది. గత ఏడాది రచ్చబండ కార్యక్రమంలో ప్రజల నుంచి తీసుకొన్న వినతి పత్రాలలోని సమస్యలను ఇంతవరకు పరిష్కరించలేదు. మళ్లీ

కొరవ 14వ పేజీలో

70 ఏళ్ల క్రితం ఈవారం

30-4-1942
పేజీలు : 8 వెల: అణా

చెంగన్న రాజీనామా

మునిసిపల్ వైస్ ఛైర్మన్, వైశ్య సంఘం ఛైర్మన్నూ పందిపాటి కేసులో జ్యాయున్నూ అయిన శ్రీమాన్ సుంకు చెంగన్న గారు వైస్ ఛైర్మన్ పదవికి రాజీనామా పెట్టాడు. 5వ తేది ఎన్నిక. బహుశా పాత వైస్ ఛైర్మన్ పెనుబోలు సుబ్బయ్య గారినే ఎన్నుకొంటారు. ఎవరైతేనేం వైశ్యేగదా. వయస్సే గదా ప్రధానం సేవజేయడానికి. సుబ్బయ్య మంచివాడు, కొంచెం బెటర్ క్యాండిడేటు గూడా.

ప్రకాశం పంతులు రాక

ఈ వారంలో ఆంధ్ర కేసరి ప్రకాశం పంతులు నెల్లూరు వచ్చి 'జమీన్‌రైతు' మీద క్రిమినల్ చర్య తీసుకొనే విషయమై టి.వి.శివరామయ్య పంతులు, వేగూరు సుబ్బారావు గార్లతో సంప్రదించి తిరుగా మద్రాసు పోయినారట.

కొన్ని శక్తులు ఆయన్ను కుదురుగుండా కూర్చోనిచ్చే చూపు కనపడడం లేదు. ఐనా ఎంత ఓపికబ్బా ఈ ముసలి సింహానికి!

నమ్ము – నమ్మకపో

బుచ్చిరెడ్డిపాళెం దొడ్లవారి కుటుంబంలో 30 మందిదాకా అంటే ఆ కుటుంబ జనాభాలో మూడో వంతు కాఫీ తాగని వారున్నారంటే మీరు నమ్ముతారా!

కొత్త హోలు ప్రొప్రయిటరు సొదాగర్ అహమ్మద్ ఖాన్ సాహెబ్ తాను పుట్టినప్పటి నుండి చేపలు, మాంసం వగైరా పదార్థాలు తినడంటే మీరు నమ్ముతారా!

50 ఏళ్ల క్రితం ఈవారం

27-4-1962
పేజీలు: 12 వెల: 0-20 న.పై

ముఖ్యమంత్రి దృష్టి చిత్తూరు మీదనే!

ముఖ్యమంత్రి సంజీవరెడ్డి గారి దృష్టి అంతా చిత్తూరు ఎన్నిక మీద, రంగా గారిని ఓడించడం మీదనే లగ్నమై ఉన్నట్లు రాజకీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది. తాను జిల్లా పరిషత్తు అధ్యక్షుల ఎన్నికకు అంత ప్రాధాన్యం ఇవ్వడం లేదనీ, రంగా ఓటమే తనకు ముఖ్యమని, చిత్తూరులో కాంగ్రెస్ బలహీనపడకుండునట్లు పరిషత్తుల అధ్యక్ష ఎన్నిక విషయాల్లో వ్యవహరించవలసిందని చెప్పారని, ఆ దృష్టితోనే నెల్లూరులో చెంచు రామానాయుణ్ణి ఎన్నుకోవలసిందిగా సలహా ఇచ్చారని తెలుస్తున్నది.

జడ్పీ అధ్యక్షునిగా చంద్రశేఖర్‌రెడ్డి ఎన్నిక!

జిల్లా పరిషత్ ఉపాధ్యక్షుడు నల్లపరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి గారు ఈ నెల 23వ తేది మూడు గంటలకు జరిగిన పరిషత్ సమావేశంలో అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికను జిల్లా కలెక్టర్ మజరుల్ హక్ నిర్వహించారు. చంద్రశేఖర్‌రెడ్డి పేరును శాసనసభ్యుడు పసుపులేటి సిద్ధయ్య నాయుడు ప్రతిపాదించగా ఆత్మకూరు పంచాయితీ సమితి అధ్యక్షుడు గంగవరపు తిరుపతి నాయుడు బలపరచారు. రెండవ నామినేషన్ ఏదీ లేనందున, చంద్రశేఖర్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు.

పిల్లలకు విషమిచ్చిన తల్లి

నెల్లూరు తాలుకా సోమరాజు పంచాయితీ అధ్యక్షుడు భీమా రాధాకృష్ణయ్య భార్య పద్మావతమ్మ 24వ తేది మధ్యాహ్నం తన నలుగురు బిడ్డలకు ఎండ్రిన్ ఇచ్చి తానూ త్రాగినట్లు, ఆమె మాత్రం అక్కడిక్కడే మరణించినట్లు, ఒక బిడ్డ పెద్దాసుపత్రిలో చేర్చిన తర్వాత చనిపోగా ముగ్గురు బిడ్డలు కోలుకొంటున్నారు.

నెల్లూరు ముచ్చట్లు

నెల్లూరీయుడిని వరించిన పెద్ద పదవి!

నెల్లూరీయుడు, హృద్రోగవైద్యంలో ప్రపంచస్థాయి పేరెన్నికగన్న డాక్టర్ కె.శ్రీనాధ్‌రెడ్డి ప్రపంచ హార్ట్ ఫెడరేషన్ అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. 20వ తేది దుబాయ్‌లో ఈ ఎన్నిక జరుగగా, ప్రపంచ వ్యాప్తంగా పాల్గొన్న 11వేల మంది ప్రతినిధులు శ్రీనాధ్‌రెడ్డిని ఈ పదవికి ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ప్రపంచ హార్ట్ ఫెడరేషన్ అధ్యక్షునిగా ఎన్నికైన తొలి భారతీయుడు డాక్టర్ శ్రీనాధ్‌రెడ్డి. ఆయన ప్రస్తుతం భారతదేశంలోని పబ్లిక్ హెల్త్ ఫౌండేషన్ అధ్యక్షునిగా పనిచేస్తున్నారు. గతంలో ఢిల్లీలోని ఆలిండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఎయిమ్స్)లోని హృద్రోగ విభాగానికి అధిపతిగా పనిచేశారు. ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు రెండోసారి బైపాస్ ఆపరేషన్ చేయడంతోపాటు ఆయన ఆరోగ్య పరిరక్షణ కమిటీకి చైర్మన్‌గా కూడా వ్యవహరిస్తున్నారు.

సిల్వర్ ఫ్యాక్టరీ అవుట్‌లెట్

925 STERLING SILVER*
(EXPORT QUALITY)
వెండి వస్తువులపై
కూలి లేదు, తరుగు లేదు. *T&C Apply

సిల్వర్ ప్లాజా
EXCLUSIVE SILVER SHOW ROOM
(A Unit of Gold Palace)
ఆచారివీధి, హోటల్ శివం ఎదురుగా,
జిల్లా పరిషత్ ఆఫీస్, నెల్లూరు.
ఫోన్ : 2331132, 2331121

శ్రీనాధ్‌రెడ్డి స్వగ్రామం సంగం మండలం విరువూరు. ఆయన తండ్రి కె.రఘునాధరెడ్డి కేంద్ర మంత్రిగా, పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా సుదీర్ఘకాలం పనిచేశారు. పెద్ద పదవికి ఎన్నికై దేశ ప్రతిష్ట ఇనుమడింపజేసిన డాక్టర్ శ్రీనాధ్ రెడ్డికి మా అభినందనలు

లా కమిషన్ చైర్మన్

ఇండియన్ లా కమిషన్ చైర్మన్, అల్లూరీయుడు జస్టిస్ పొణకా వెంకట్రామిరెడ్డి 22వ తేది నెల్లూరు వచ్చారు. రంగనాధస్వామితోపాటు గొలగమూడి వెంకయ్యస్వామిని ఆయన సందర్శించారు. గొలగమూడి ఆశ్రమ కమిటీ నేతృత్వంలో జరిగిన ఇంటర్ పరీక్షల్లో ప్రతిభావంతుల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఊహల్లో ఓటర్లు

నెల్లూరు పార్లమెంటు, ఉదయగిరి అసెంబ్లీ నియోజకవర్గాల ఉప ఎన్నికల కోసం ఓటర్లు ఎదురు చూస్తున్నారు. పార్లమెంటు స్థానానికి కాంగ్రెస్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేయనున్న తిక్కవరపు సుబ్బరామిరెడ్డి, మేకపాటి రాజమోహన్‌రెడ్డిలు గెలుపు కోసం బాగా ఖర్చు పెడతారని ప్రచారం జరుగుతుంది. పోటీలో ఉండే మూడు పార్టీల అభ్యర్థుల నుంచి ఒక్కో ఓటరుకు 1700 రూపాయలు కేవలం ఓటు వేయను గిట్టుబాటు అవుతుందని ఊహల్లో విహరిస్తున్నారు. ఉదయగిరిలో ఈ మొత్తం ఇంకా పెరుగుతుందని భావిస్తున్నారు. ఏ పార్టీ అభ్యర్థి డబ్బులిచ్చినా తీసుకొని కోవూరులో మాదిరి ఇష్టమొచ్చిన వారికి ఓటు వేస్తారా? లేక ఎక్కువ డబ్బులిచ్చిన వారికి ఓటు చేస్తారా అనే విషయాన్ని ఇప్పుడే చెప్పలేం. 13 లక్షల మంది ఓటర్లకు డబ్బులివ్వాలంటే అది మామూలు విషయం కాదని రాజకీయ విశ్లేషకులు చెబుతుండగా ఓటర్లు మాత్రం పోటీ చేస్తున్న కుబేరుల నుంచి డబ్బు తీసుకొంటే తప్పుకాదన్న భావనకు ఎన్నికల ప్రచారానికి ముందే రావడం కాస్త విడ్డూరమనిపిస్తుంది.

పాత కమిషనర్‌కు జైలుశిక్ష

నెల్లూరు మునిసిపల్ కమిషనర్‌గా గతంలో పనిచేసిన ఛార్లెస్ ఉమాపతి లంచం తీసుకొంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడిన కేసులో ఎసిబి కోర్టు మూడేళ్ల జైలు శిక్ష 20వేల రూపాయల జరిమానా విధిస్తూ 23వ తేది తీర్పు చెప్పింది. ఉమాపతి 2005 డిశంబర్ 23వ తేది మునిసిపల్ కాంట్రాక్టర్ జి.సురేంద్ర బాబు చేసిన పనుల తాలుకు బిల్లులివ్వను 50వేలు లంచం తీసుకొంటూ ఎసిబికి పట్టుబడ్డాడు.

పెంచలకోన నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు!

పెంచలకోనలోని లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు మే 1వ తేది నుంచి 7వ తేది వరకు జరుగుతాయి. 1వ తేది అంకురార్పణ, 2వ తేది శేష వాహనోత్సవం, 3వ తేది బంగారు గరుడసేవ, 5వ తేది కళ్యాణోత్సవం, 6వ తేది తెప్పోత్సవం, 7వ తేది గోనుపల్లిలో గ్రామోత్సవం జరుగుతాయి. 4వ తేది వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. 5వ తేది కళ్యాణోత్సవాన్ని పురస్కరించుకొని దేవస్థానం చైర్మన్ నెల్లూరు రవీంద్రరెడ్డి ముత్యాల తలంబ్రాలు సమర్పిస్తారు. 4వ తేది సినీగాయకులు మల్లికార్జున్, గోపికాపూర్ణిమ బృందం పాటకచ్చేరి ఏర్పాటు చేశారు. స్వామి వారి భక్తులను బ్రహ్మోత్సవాలకు తరలి రమ్మంటున్నారు దేవస్థానం చైర్మన్ నెల్లూరు రవీంద్రరెడ్డి, కార్యనిర్వహణాధికారి శనగవరం శ్రీరామమూర్తి.

కృష్ణచైతన్య హవా!

జూనియర్ ఇంటర్ ఫలితాల్లో నెల్లూరు కృష్ణచైతన్య కాలేజి విద్యార్థులు అద్భుత ప్రతిభ చూపారు. ఎంఇసి విభాగంలో కె.వి.హిమబిందు 500 మార్కులకు గాను 483 సాధించి జిల్లాలో ప్రప్రథమ స్థానంలో నిలచింది. ఎంపిసి విభాగంలో గడ్డం ఉత్తేజ్‌రెడ్డి 462, కె.మదన్ 461 మార్కులు పొందారు. సాధారణ విద్యార్థులతో అద్భుత ఫలితాలు తమకే సాధ్యమంటున్నారు కాలేజి నిర్వాహకుడు చంద్రశేఖర్‌రెడ్డి.

శ్రీ గాయత్రి విద్యార్థుల ప్రతిభ

ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాల్లో శ్రీ గాయత్రి ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్ నెం.1గా నిలిచిందని విద్యాసంస్థల చైర్మన్ వివిఆర్‌కె మూర్తి చెప్పారు. ఎంపిసి గ్రూప్‌లో తమ విద్యార్థిని జి.కె.వైష్ణవి 465 మార్కులు సాధించిందని, బైపిసిలో ప్రత్యూష 436, ఎం.ఈ.సిలో బి.దివ్య 486 మార్కులు సాధించిందన్నారు. ఎంపిసిలో 464 మార్కులు నలుగురికి వచ్చాయని, 9 మందికి 463, 21 మందికి 461 మార్కులు వచ్చాయన్నారు. టాప్‌టెన్‌లో ఎంపిసిలో 158మంది, బైపిసిలో 41 మంది, ఎం.ఈ.సిలో ఆరుగురు విద్యార్థులు నిలిచారన్నారు. ఈ యేడాది నుంచి నెల్లూరులో శ్రీ గాయత్రి జూనియర్ కళాశాల ప్రారంభిస్తామన్నారు.

ఎల్ఐసి రమణారెడ్డి మరణం

నెల్లూరులో సీనియర్ మోస్ట్ ఎల్ఐసి ఏజెంట్ నాగారెడ్డి వెంకట రమణారెడ్డి(82) 22వ తేది మరణించారు. ఏజెంటు అంటే పాలసీ కట్టించుకొని పట్టాదారులను వదిలేసే రకంకాదు రమణారెడ్డి. ఎప్పటికప్పుడు వాళ్లు చెల్లించాల్సిన ప్రీమియం వివరాలు గడువు కంటే ముందుగా వారింటికి వెళ్లి ఓపిగ్గా తెలియజేసేవాడు. ఆయనకు భార్య, కుమారుడు, ఇద్దరు కుమార్తెలున్నారు. ప్రఖ్యాత సినీ దర్శకుడు ఎ.కోదండరామిరెడ్డి ఆయన పెద్దల్లుడు. కుటుంబ పెద్దను కోల్పోయిన వారి కుటుంబసభ్యులకు మా సానుభూతి.

ఉత్తరక్రియలు



శ్రీ నాగారెడ్డి వెంకట రమణారెడ్డి
(ఎల్ఐసి ఏజెంట్)
తేది 22-4-2012 ఆదివారం నాడు మరణించారు.
వారి ఉత్తరక్రియలు 2-5-2012 బుధవారం
నెల్లూరు బాలాజీనగర్ గౌడ హాస్టల్ సెంటర్‌లోని
డోర్ నెం.25-2-145-1 మా స్వగృహం
నందు జరుగును. కావున బంధుమిత్రులకు
తెలియజేయడమైనది.
భార్య : నాగారెడ్డి సులోచనమ్మ
మరియు కుటుంబసభ్యులు

శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానము




పెంచలకోనక్షేత్రం, రాపూరు మండలం, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా. ఫోన్ : 08621 - 221604

: బ్రహ్మోత్సవ కార్యక్రమములు :

తేది 03-05-2012 రాత్రి 10-00 గంటలకు - బంగారు హనుమంత సేవ
తేది 04-05-2012 రాత్రి 11-00 గంటలకు - బంగారు గరుడ సేవ
తేది 05-05-2012 ఉదయం 10-40 గంటలకు - శ్రీవారి తిరు కళ్యాణోత్సవము
సాయంత్రం 06-00 గంటలకు - రథోత్సవము (తిరుత్తేరు)
తేది 06-05-2012 రాత్రి 07-00 గంటలకు - తెప్పోత్సవము

తేది 04-05-2012 శ్రీ నృసింహ జయంతి సందర్భంగా వెంకటగిరి ఎమ్మెల్యే శ్రీ కురుగొండ్ల రామకృష్ణ గారిచే శ్రీవారికి పట్టు వస్త్రములు సమర్పణ.
తేది 05-05-2012 శ్రీ స్వామివారి కళ్యాణం సందర్భంగా దేవస్థాన చైర్మన్ శ్రీ నెల్లూరు రవీంద్రరెడ్డి గారిచే ముత్యాల తలంబ్రాలు సమర్పణ.



భక్తులందరికీ సాదర ఆహ్వానం! ధర్మకర్తల మండలి భక్తులు శ్రీస్వామివారిని దర్శించి తరించ ప్రార్థన.

గుమ్మళ్ళపు ఢిల్లీబాబు, చల్లా రఘురామిరెడ్డి, మన్నారపు రవికుమార్, చెలికం భాస్కర్‌రెడ్డి, కుదిగుంట అంకయ్య, తుమ్మలపల్లి శ్రీదేవి, దాసరి రాజగోపాల్‌నాయుడు, చల్లా పెంచలరెడ్డి, పెంచల నరసింహయ్య (ఎక్స్ ఆఫిషియో మెంబరు)

నెల్లూరు రవీంద్రరెడ్డి
చైర్మన్

శనగవరం శ్రీరామమూర్తి
సహాయ కమిషనరు మరియు
కార్యనిర్వహణాధికారి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యం!

నెల్లూరులో వెంకయ్యనాయుడు

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాలనలో ఘోరవైఫల్యం చెందాయని బిజెపి సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు ముప్పవరపు వెంకయ్యనాయుడు విమర్శించారు. ఢిల్లీ కార్పొరేషన్ ఎన్నికల ఇన్‌ఛార్జిగా వ్యవహరించి పార్టీకి విజయం చేకూర్చి పెట్టినందుకుగాను జిల్లా పార్టీ ఆయనను అభినందించింది. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ కల్లబొల్లి మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజల బాగోగులు గాలికి వదిలేసిందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నా వాటి గురించే పట్టించుకోకుండా అధికారాన్ని కాపాడుకొనేందుకు తాపత్రయపడుతున్నాయని విమర్శించారు. కేంద్ర, రాష్ట్రాల్లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజల విశ్వాసాన్ని కోల్పోయాయన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి నాయకత్వలేమి ఏర్పడిందన్నారు. ఇప్పటికి ముగ్గురు ముఖ్యమంత్రులు మారారని, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జీలు మారుతూ మూడో కృష్ణుడు వచ్చాడని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి వారికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో బిజెపి కేంద్ర, రాష్ట్రాల్లో బలీయమైన శక్తిగా ఎదగనుందన్నారు. వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రజలు నివసించే ఢిల్లీలో కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపి విజయం సాధించడం ఆ పార్టీ పట్ల ప్రజల్లో ఉన్న అభిమానానికి నిదర్శనం అన్నారు. కార్యకర్తలు ప్రజలకు మరింత దగ్గరై వారి ఆదరణ చూరగొనాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు చేత కేక్ కట్ చేయించి సంబరాలు జరుపుకొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు కర్నాటి ఆంజనేయరెడ్డి, భాస్కర్‌గౌడ్, అంకయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బిల్డర్స్ అసోసియేషన్‌కు బొల్లినేని శీనయ్య!

అఖిల భారత బిల్డర్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షునిగా నెల్లూరీయుడు, మాముడూరుకు చెందిన బొల్లినేని శీనయ్య ఎన్నికయ్యారు. 23వ తేది నెల్లూరు వచ్చిన ఆయన్ను దర్గామిట్టలోని 'లియో' హోటల్‌లో బిల్డర్లు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాభివృద్ధిలో భాగంగా రోడ్లు, భవనాలు, ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణంలో బిల్డర్లు విశేష కృషి చేస్తున్నారు. కానీ ప్రభుత్వాల నుంచి సకాలంలో బిల్లులు అందక ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. తమ సంఘానికి దేశవ్యాప్తంగా 130 అనుబంధ కార్యాలయాలున్నట్లు శీనయ్య చెప్పారు.

గ్యాస్ ఏజెన్సీలకు జెసి హెచ్చరిక!



జాయింట్ కలెక్టర్ సౌరభ్‌గౌర్.

వినియోగదారులకు సకాలంలో వంట గ్యాస్ సరఫరా చేయని గ్యాస్ ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సౌరభ్‌గౌర్ పౌరసరఫరాల శాఖ అధికారులను ఆదేశించారు. ఇటీవల జిల్లావ్యాప్తంగా వంట గ్యాస్ సక్రమంగా సరఫరా కాకపోవడంపై ప్రజల నుంచి అనేక ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో జాయింట్ కలెక్టర్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు, పౌరసరఫరాల శాఖాధికారులతో ఇటీవల సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. గ్యాస్ బుక్ చేసుకున్న వారికి గ్యాస్ అందించకుండా బయట మార్కెట్‌లో అధిక ధరకు సిలిండర్‌ను విక్రయించే ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఏజెన్సీలకు చెందిన గోడౌన్లలో సిలిండర్లు స్టాకు ఉన్నప్పటికి లేవని చెబుతూ నెల రోజులకు పైగా వినియోగదారులను ఇబ్బంది పెడుతున్నారు. సంబంధిత అధికారులు గోడౌన్లను తనిఖీ చేసి స్టాకు రిజిష్టర్లను తప్పనిసరిగా పరిశీలన చేయాలని జెసి కోరారు. వినియోగదారులను మోసగిస్తున్నారన్న విషయం బయటపడితే అటువంటి ఏజెన్సీలను సీజ్ చేయాలని ఆదేశించారు. జెసి ఆదేశాలతోనైనా ఏజెన్సీ నిర్వాహకుల్లో మార్పు వస్తుందేమో వేచి చూడాలి.

భవిష్యత్తు వైఎస్ఆర్ కాంగ్రెస్‌దే!

వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి పీఠం అధిష్టించడం తథ్యమని భవిష్యత్ వైఎస్ఆర్ పార్టీదేనని నెల్లూరు మాజీ పార్లమెంటు సభ్యుడు మేకపాటి రాజమోహన్‌రెడ్డి జోస్యం చెప్పారు. ఆనం వివేకానందరెడ్డి అనుచరుడిగా ఉన్న మాజీ కార్పొరేటర్ సంక్రాంతి కళ్యాణ్ వైకాపాలో చేరిన సందర్భంగా సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేకపాటి రాజమోహన్‌రెడ్డి, కాకాణి గోవర్ధన్‌రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఉప ఎన్నికల్లో వైఎస్ఆర్ పార్టీ విజయాన్ని నిలువరించడానికి కాంగ్రెస్, టిడిపిలు ఎన్ని ప్రయత్నాలు చేసినా ప్రయోజనం లేదన్నారు. ప్రజల గుండెల్లో వైఎస్ గూడుకట్టుకొని ఉన్నారన్నారు. చివరకు కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల్లో పోటీచేసేందుకు అభ్యర్థులు దొరక్క వలస నేతలపై ఆధారపడుతోందన్నారు. తెలుగుదేశం పార్టీలో అయితే చంద్రబాబు ఒత్తిడి తట్టుకోలేక, ఎన్నికల్లో పోటీ చేయలేక ఆ పార్టీ నేతలు సెల్‌ఫోన్ స్విచ్ ఆఫ్ చేసేస్తున్నారని వ్యంగ్యంగా మాట్లాడారు. ఆనం సోదరులకు నూకలు చెల్లాయని ప్రజలు వారికి తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గరపడ్డాయని ఆ పార్టీ కన్వీనర్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి విమర్శించారు. కొత్తగా పార్టీలో చేరిన సంక్రాంతి కళ్యాణ్ మాట్లాడుతూ ఆనం వివేకానందరెడ్డి ఒంటెద్దు పోకడ భరించలేక బయటకు వచ్చానన్నారు. శ్రీధర్‌కృష్ణారెడ్డి, వివేకానందరెడ్డి తోడు దొంగలని తీవ్ర ఆరోపణలు చేశారు.



వేణుగోపాల్‌నగర్‌లో జరిగిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మేకపాటి రాజమోహన్‌రెడ్డి.

● మెట్రోనగరాలకు

ధీటుగా నాజ్ జ్యూయలరీ!



అనితా జైన్.

మెట్రో నగరాలకు ధీటుగా నెల్లూరులో నాజ్ జ్యూయలరీని ఏర్పాటు చేసినట్లు ప్రముఖ జమాలజిస్ట్, ఫ్యాషన్ డిజైనర్ అయిన శ్రీమతి అనితా జైన్ తెలిపారు. షోరూంలోని ప్రత్యేకతలను ఆమె వివరిస్తూ కట్, కలర్, క్లారిటీ క్యారట్, క్రెడిబిలిటీ 5సితో కూడిన అన్ని రకాల వజ్రాభరణాలను, వివిధ రకాల బంగారు వడ్డాణాలు, గాజులు, చైన్‌లు, నెక్లెస్‌లు ఎక్కువ మాడళ్లలో నాజ్ జ్యూయలరీలో ఉంచినట్లు చెప్పారు. నాజ్ జ్యూయలరీ నిర్వాహకుడు నిఖిల్‌జైన్ మాట్లాడుతూ తమ ఖాతాదారులకోసం అక్షయ వృక్షం బంగారు పొదుపు పథకాన్ని ప్రవేశ పెట్టామని నెల నెలా సభ్యులు కట్టే మొత్తానికి విలువైన బంగారాన్ని వారి ఖాతాలో వెయ్యడం జరుగుతుందని, 12 నెలల కాలపరిమితి అయిన తర్వాత వారి ఖాతాలో ఉన్న బంగారానికి తగ్గట్లు వస్తువు తీసుకోవచ్చున్నారు. అంతే కాకుండా ఈ నెల 30వ తేదీలోగా అక్షయ వృక్షంలో చేరేవారికి ఐదు గ్రాముల వరకు బంగారు లక్ష్మీకాయిన్, ఒక ట్రావెలింగ్ బ్యాగు ఉచితంగా ఇస్తున్నామని ఈ అవకాశం అందరూ వినియోగించుకోవాలన్నారు.

✦ శాస్త్ర పరిజ్ఞానం

ప్రజలకు ఉపయోగపడాలి!

వ్యవసాయ శాస్త్రవేత్త ఎం.ఎస్.స్వామినాధన్



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాధన్.

శాస్త్ర పరిజ్ఞానం ఏదైనా ప్రజలకు ఉపయోగపడాలని అప్పుడే దానికి సార్థకత లభిస్తుందని ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త, పద్మవిభూషణ్ ఎం.ఎస్.స్వామినాధన్ అభిప్రాయపడ్డారు. విక్రమ సింహపురి యూనివర్శిటీ ఆధ్వర్యంలో జరుగనున్న అంతర్జాతీయ సదస్సుకు సంబంధించిన బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ దేశంలో అత్యధిక సంఖ్యలో ప్రజలు కలుషితనీటి కారణంగానే అనారోగ్యం పాలవుతున్నారని తెలిపారు. దానిని దృష్టిలో ఉంచుకొని నీటిని శుద్ధిచేసే యంత్రాల ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. దీనికి సంబంధించి ప్రభుత్వానికి తగిన సూచనలు చేశామన్నారు. వ్యవసాయరంగం, రైతుల సమస్యలను ప్రస్తావించిన స్వామినాధన్ రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర లభించినపుడే రైతులు వ్యవసాయం చేయగలుగుతారని, లేదంటే సాగు కష్టతరం అవుతుందన్నారు. దీని కోసం ప్రభుత్వానికి నివేదిక సమర్పించామన్నారు. శాస్త్ర పరిశోధనా అంశాలపై విక్రమ సింహపురి యూనివర్శిటీ సదస్సులు నిర్వహించేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. అనంతరం బ్రోచర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో యూనివర్శిటీ ఉప కులపతి రాజారామిరెడ్డి, రిజిస్ట్రార్ నారాయణరెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● ఆర్థిక నేరాలపై

క్రైం పోలీసులకు శిక్షణ



శిక్షణతోనైనా క్రైం పోలీసులు మారేనా?

ఆర్థికపరమైన నేరాలు, నకిలీ కరెన్సీ కేసులను త్వరితగతిన విచారణ జరిపేందుకు సిసిఎస్ పోలీసులకు శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు సంబంధించి రాష్ట్ర సిఐడిలో ఆర్థిక నేరాల కేసులను పర్యవేక్షించే ప్రత్యేక బృందం కసరత్తు చేస్తుంది. శాంతి భద్రతల విభాగంలో పనిచేసేవారికి శిక్షణ ఇవ్వాలని తొలుత భావించారు. అయితే రాష్ట్రవ్యాప్తంగా అధిక సంఖ్యలో శిక్షణ ఇవ్వాల్సి రావడం వలన కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయని భావించి అన్ని జిల్లాల్లో సిసిఎస్ పోలీసులను ఎంపిక చేశారు. ప్రధానంగా నకిలీ కరెన్సీ గుర్తించే విధంగా ప్రత్యేక శిక్షణ ఇస్తారు. దేశ ఆర్థిక వ్యవస్థను విచ్ఛిన్నం చేస్తున్న నకిలీ కరెన్సీపై ప్రత్యేక దృష్టిసారిస్తారు. సిసిఎస్ పోలీసుల పనితీరును మరింత మెరుగు పరచాలన్న లక్ష్యంతో సిఐడి ఆర్థిక నేరాల విభాగం సూచన మేరకు కొంత మంది పోలీసులను శిక్షణకు పంపుతున్నారు.

అడుగు పెట్టకండి!

● అధికారులకు సౌత్‌ఆములూరు ప్రజల అల్టిమేటం

జిల్లాలో పలుచోట్ల ప్రజాపథం కార్యక్రమం జరుగుతున్న సంగతి తెలిసిందే. పలు ప్రాంతాలలో సమస్యలు పరిష్కారం కావడం లేదని నిరసన వ్యక్తం చేస్తున్నారు ప్రజలు. తోటపల్లి గూడూరు మండలం సౌత్ ఆములూరులో మాత్రం ప్రజాపథం, మరొక కార్యక్రమం పేరుతో మా వూరికి రావొద్దంటూ అధికారులకు తెగేసి చెప్పారు. అధికారులు ఈ కార్యక్రమం కోసం గ్రామానికి రాగానే స్థానిక తెలుగుదేశం పార్టీ నేతలు ఒక్కసారిగా అధికారులను ప్రశ్నలతో దులిపిపారేశారు. జాఫర్‌సాహెబ్ డిస్ట్రిబ్యూటరీ కెనాల్ మాజీ అధ్యక్షుడు మద్దెన గోపాల్‌నాయుడు, మాజీ సర్పంచ్ చావా కోటయ్యనాయుడు మరోనేత గోపాల్‌నాయుడుపై వ్యాఖ్యలు చేశారు. గతంలో ఇచ్చిన అర్జీలకు మోక్షం లేదు. వెంకన్నపాళెం సాగునీటి సంఘాన్ని నిర్లక్ష్యం చేశారు. ఇరిగేషన్‌శాఖ నుంచి సరైన సమాధానం కానీ, సమాచారం కానీ లేదని మండిపడ్డారు. ఎఇ అడ్రస్ వుండడని, విలుకానిపల్లి కాలువ బ్రిడ్జి కూలిపోతే దానిని పట్టించుకొనే వారే లేకుండా పోయారన్నారు. దీని వలన రైతులు ఇబ్బందులు పడతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా వర్క్‌ఇన్స్‌పెక్టర్ ఉదయ్‌భాస్కర్ చెప్పిన సమాధానం వారిని మరింత ఆగ్రహానికి గురిచేసింది. కాంగ్రెస్ నేత గుడ్లూరు వెంకయ్యనాయుడు మాట్లాడుతూ అధికారులు రైతులకు ఏడు గంటలు విద్యుత్ సరఫరా చేయడం లేదని, ఎబి స్విచ్చులు ఏర్పాటు చేయకపోవడం దారుణమని ఆరోపించారు. పరిస్థితి గందరగోళంగా మారడంతో స్పెషలాఫీసర్ రవిచంద్ర ప్రసాద్, ఎంపిడిఓ సావిత్రమ్మ కలుగజేసుకొని ఆగ్రహంగా వున్న నేతలను, స్థానికులను శాంతపరచారు.

ప్రజాపథానికి దూరంగా వైకాపా!

● రామిరెడ్డి ప్రతాప్‌రెడ్డి వ్యూహమేమిటో?

ప్రతిపక్ష పార్టీలు ప్రజాపథం కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటూ అధికార పక్షాన్ని, అధికారులను ప్రజాసమస్యలపై నిలదీస్తూ ప్రజలతో మమేకం అయ్యేందుకు ఒక వేదికగా మలచుకొంటుంటే కావలి వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ నేతలు మాత్రం ఈ కార్యక్రమానికి దూరంగా వుంటుండడం చర్చనీయాంశమైంది. ఆ పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జి రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి గడపగడపకు వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ కార్యక్రమంలో బిజీగా వుండడంతో ఆయన అనుచరులు, పార్టీ కార్యకర్తలు ప్రజాపథానికి దూరంగా వుండిపోయారు. ప్రతాప్ స్వంత ప్రాంతమైన కావలి పాతవూరులో దాదాపు పది వార్డుల్లో ప్రజాపథం జరిగినా ఎవరూ ఆ వైపు తొంగిచూడకపోవడం చర్చనీయాంశమయ్యింది. ఆయన ఎప్పుడు నగరంలో వున్నా, ఏ కార్యక్రమంలో పాల్గొన్నా చుట్టూ వుండే మందీమార్బలం, చోటానేతలు ప్రతాప్‌రెడ్డి లేకపోవడంతో ప్రజాపథం జరిగే దరిదాపులలోకి పోలేదట. వైఎస్ఆర్ పార్టీ నేతలు వస్తే సమస్యలు చెప్పుకొని పరిష్కరించుకోవచ్చని ఆశపడ్డ ఆ పార్టీ అభిమానులు, స్థానికులకు నిరాశే ఎదురయ్యింది. మరోవైపు ప్రజాపథం కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ గ్రంధి యానాదిశెట్టి వ్యవహారంపై బిజెపి నేతలు మండిపడ్డారు. అధికారులతోపాటు గ్రంధి వేదికపై కూర్చోవడాన్ని చూసి ఆపార్టీ నేతలు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆర్‌డిఓ సుబ్రహ్మణ్యేశ్వరరెడ్డిని దీనిపై నిలదీయడంతో గందరగోళం నెలకొనింది.

వైఎస్ పథకాలే శ్రీరామరక్ష

కావలిలో మేకపాటి రాజమోహన్‌రెడ్డి

ఎందరు బడా కోటీశ్వరులు పోటీలో నిలచినా ప్రజల్లో జగన్ పట్ల వున్న అభిమానం ముందు నిలువలేరని మాజీ పార్లమెంటు సభ్యుడు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత మేకపాటి రాజమోహన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బోగోలు మండలంలో కావలి నియోజకవర్గ ఇన్‌చార్జి రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డితో కలసి ప్రచారం నిర్వహించారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అమలుకావాలంటే జగన్ నాయకత్వం అవసరమని, దాన్ని గుర్తుంచుకొని ప్రజలందరూ పార్టీకి వెన్నుదన్నుగా నిలచి నెల్లూరు పార్లమెంటు ఎన్నికలో తనను గెలిపించాలని కోరారు. ఎందరు ఎన్ని అడ్డదారులు తొక్కినా, కోటీశ్వరులు పోటీలో నిలబడ్డా జగన్ గాలి ముందు ఎవ్వరూ నిలవలేరన్నారు. ప్రతాప్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం, కాంగ్రెస్‌పార్టీకి సత్తా వుంటే ఉప ఎన్నికలలో డిపాజిట్లు దక్కించుకోవాలని సవాల్ విసిరారు. వైఎస్ హయాంలో కులమతాలకతీతంగా ప్రజలు సంక్షేమ పథకాల ఫలాలను అందుకొన్నారని, వాళ్లు వైఎస్‌ను గుండెల్లో పెట్టుకొని పూజిస్తున్నారని మరింతగా సంక్షేమ పథకాలు అందాలంటే జగన్‌ను ముఖ్యమంత్రి చేయాలని కోరారు.

బాలుడి మరణంపై విచారణ

కావలి మండలం వెంకటేశ్వరపురంలో మరణించిన బాలుడు ఘటనపై పోలీస్ అధికారులు విచారణ చేపట్టారు. ఈ ప్రాంతానికి చెందిన నాగేశ్వరరావు కుమారుడు ప్రసన్నకుమార్ (9) ఇటీవల వాగులో పడి మరణించాడు. దీనిపై బాలుడి తల్లిదండ్రులు ఆలస్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కలకలం రేగింది. తమ బిడ్డను మత్స్యకార కుటుంబాలకు చెందిన ప్రసన్న, ప్రవీణ్, రాధాకృష్ణ, హర్షవర్ధన్, భాస్కర్‌లతో కలసి చిప్పలేరు వద్దకు తీసుకెళ్లి కాలువలో తోసేసి చంపేశారని ఫిర్యాదు చేశారు. ఈ విషయం తెలుసుకొని తామక్కడికి వెళ్లగా కొందరు తీర ప్రాంతానికి చెందిన కాపులు దీనిపై ఎవరికైనా చెప్తే చంపేస్తామని బెదరించారన్నారు. దళిత సంఘం నేతలు అండగా నిలువడంతో పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. దీనిపై స్పందించిన డిఎస్పీ ఇందిర బాలుడి మృతదేహాన్ని వెలికితీసి తహశీల్దార్ ఆధ్వర్యంలో పంచనామా నిర్వహించారు. నిందితులను కఠినంగా శిక్షించాలని బాధితులు డిమాండ్ చేశారు.

ధాన్యం కొన్నామన్నారు... డబ్బులివ్వలేదు!

● కావలిలో అల్లాడుతున్న రైతన్నలు

ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు మద్దతు ధర లభించక తీవ్రంగా నష్టపోతున్న రైతాంగానికి ధాన్యం అమ్మకాలతోపాటు నగదు చెల్లింపులు సమస్యగా మారుతున్నాయి. గిట్టుబాటు ధరలేక, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, దళారులు, మిల్లర్ల మధ్య నలిగిపోతున్న రైతాంగానికి ఇప్పుడు కొత్త చిక్కులొచ్చిపడ్డాయి. వచ్చినంత వరకు చాలనుకొని ధాన్యాన్ని మిల్లర్లకు అమ్మితే రైతులకు వారిచ్చే చెక్కులు బౌన్స్ అవుతుండడంతో మరింత ఆందోళన చెందుతున్నారు. కావలి ప్రాంతంలో ఈ సమస్య అధికంగా వుంది. ఇక్కడి కొనుగోలు కేంద్రంలో రికార్డు స్థాయిలో 43 62 టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని చెప్పుకొనే అధికారులు రైతులకు నగదు చెల్లింపు విషయంలో చొరవ చూపక పోవడం పట్ల విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు చేసిన రెండు మూడురోజులలో రైతులకు చెక్కులు అందించాలి. అయితే చెక్కులు ఇచ్చినా ఖాతాల్లో డబ్బులు వుండకపోవడంతో బ్యాంకులకు వెళ్లిన రైతులు ఉసూరుమంటూ వెనుదిరగాల్సి వస్తుండడంతో తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది.

బిసిలకు 50శాతం సీట్లు కేటాయించాలి!

స్థానిక సంస్థల ఎన్నికలలో బిసిలకు యాభైశాతం సీట్లు కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం కన్వీనర్ బిరుదరాజు బాలాజీరాజు డిమాండ్ చేశారు. గూడూరు ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 65ఏళ్లు గడుస్తున్నా బిసిలకు ఒరిగిందేమీ లేదన్నారు. రాష్ట్ర జనాభాలో 54శాతం వున్న బిసి కులాల వారికి ఇప్పటికీ రాజకీయ, ఆర్థిక, విద్య, ఉద్యోగ రంగాలలో అణచివేతకు గురిఅవుతూనే వున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో దాదాపు 45 బిసి కులాల వారు జీవిస్తున్నారని, వీరందరిని ఒకతాటిపైకి తెచ్చి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో విరివిగా పాల్గొనేలా కృషి చేస్తామన్నారు. రాష్ట్రప్రభుత్వం నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందిస్తున్నా అవి అధిక భాగం రాజకీయ దళారుల చేతుల్లోకి పోతున్నాయి తప్ప అర్హులకు అందడం లేదన్నారు. దీనిపై ముఖ్యమంత్రి సమగ్ర దర్యాప్తు జరిపించి తగిన న్యాయం చేయాలని కోరారు. వసతి గృహాల్లో వుంటూ చదువుకొనే బిసి విద్యార్థులకు అందించే మెస్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిసి నేతలు సంక్రాంతి జవ్వయ్యాదవ్, సుదర్శనరాజు, బత్తిన మాధవరావు, సునీల్ తదితరులు పాల్గొన్నారు.




రాజకీయ వ్యాపారులు వారు...

మేకపాటి బ్రదర్స్‌పై ధ్వజమెత్తిన కంభం



మేకపాటి సోదరులు రాజకీయ వ్యాపారులని అలాంటి వారిని ఎన్నికలలో ఓడించి తగిన బుద్ధి చెప్పాలని మాజీ శాసనసభ్యుడు, కాంగ్రెస్ నేత కంభం విజయరామిరెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ఉదయగిరిలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మేకపాటి సోదరులపై విమర్శలు గుప్పించారు. నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గ అభివృద్ధికి, ఉదయగిరి నియోజకవర్గానికి మేకపాటి సోదరులు చేసిందేమీ లేదన్నారు. స్వార్థంతో సొంత వ్యాపారాలు చేసుకోవడానికి, ఆస్తులు కూడబెట్టుకోడానికి మాత్రమే ప్రాధాన్యతనిచ్చారు తప్ప ప్రజల బాగోగులు, నియోజకవర్గాల అభివృద్ధి గురించి పట్టించుకోలేదని విమర్శించారు. బినామీ పేర్లతో ఉదయగిరి ప్రాంతంలో కాంట్రాక్టు పనులు చేసి నమ్ముకున్న కార్యకర్తలకు ద్రోహం చేసి జగన్ పంచన చేరారన్నారు. వీరికి సాక్షి దినపత్రిక కరపత్రంలా మారిందని కాంగ్రెస్ పార్టీపై విమర్శలు వ్రాసేందుకు ఉపయోగపడుతోందన్నారు. మేకపాటి సోదరులు ఉప ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లిస్తారన్నారు. ఈ సమావేశంలో కమ్మవారిపాళెం సొసైటీ మాజీ అధ్యక్షుడు మద్దిరెడ్డి రమణారెడ్డి, మాజీ సర్పంచ్ కల్లూరు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





ప్రముఖ సంగీత విద్వాంసురాలు బాలార్క కస్తూరి తిలకం పేరుతో రూపొందించిన సిడిని నెల్లూరు టౌన్‌హాల్‌లో ఆవిష్కరిస్తున్న ప్రముఖ గాయకులు పారుపల్లి రంగనాథ్ తదితరులు.

నష్టపోతున్న నిమ్మరైతులు!

జిల్లాలో నిమ్మసాగు చేపట్టిన రైతులను తెగుళ్ల బెడద వెంటాడుతోంది. ఆకు ముడత, మంగు తెగులు సోకి మందుల వాడకానికి అధికంగా ఖర్చు చేయాల్సి వస్తుండడంతో నిమ్మరైతులపై అదనపు భారం పడుతోంది. జిల్లాలోని సంగం, మర్రిపాడు, జంగాల దొరువు, కొరిమెర్ల, నీలాయపాళెం, తలుపూరుపాడు గ్రామాల్లో 300 ఎకరాల్లో రైతులు నిమ్మసాగు చేపట్టారు. తెగుళ్లు సోకడంతో నిమ్మకాయల రేటు పడిపోయింది. గతంలో 80 కిలోల నిమ్మబస్తా 4వేలు వుండగా, ప్రస్తుతం సగానికి పడిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇదే అదనుగా భావించి దళారులు మరింతగా రైతులను దోచుకొంటుండడంతో అన్ని విధాల నష్టపోతున్నారు నిమ్మరైతులు. ఎకరాకు 20వేల రూపాయలకుపైగా పెట్టుబడి పెట్టి నిమ్మసాగు చేసిన రైతులు, కౌలుకు తీసుకొన్న రైతుల పరిస్థితి దారుణంగా వుంది.

వెంటాడుతున్న తెగుళ్ల బెడద

స్కూటర్ల పార్టులు కొట్టేస్తున్న పోలీసులు!

కావలిలో పరువు పోగొట్టుకొన్నారు

కంచే చేను మేసిన చందంగా వుంది కావలి పట్టణంలో పోలీసుల తీరు. వాహనాలు దొంగతనానికి గురై తిరిగి దొరికిన సందర్భాలలో పోలీస్‌స్టేషన్‌కు తరలించి యజమానులకు అప్పగిస్తారు. ఇలాంటి సందర్భాలలో వాహనాల స్పేర్‌పార్ట్స్ గల్లంతవుతున్నాయి. వాహనం దొరికిన తర్వాత కంటే పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లిన తర్వాతే పరికరాలు మాయం అవుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. కొందరు కానిస్టేబుళ్లు ఆయా వాహనాలలో విలువైన పరికరాలను తస్కరించి అసలు దొంగలు తమ ముందు బలాదూర్ అని నిరూపిస్తున్నారట. దొంగల నుంచి రికవరీ చేసిన వాహనాలే కాక ఫైన్‌కట్టని వాహనాలు, పోలీసులు పట్టుకొన్న వాహనాలను స్టేషన్‌కు తరలిస్తే పరికరాలు గల్లంతవుతున్నాయి. ఇలాంటి ఘటనలు అధికం అవుతుండడంతో పోలీసులపై గౌరవం కావలి రైలుపట్టాలపాలవుతోంది.

జగన్‌కు పట్టం కడితే అధోగతే!

సీతారామపురంలో బొల్లినేని రామారావు

వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి పట్టం కడితే రాష్ట్రం అధోగతి పాలవుతుందని ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బొల్లినేని రామారావు విమర్శించారు. సీతారాంపురం మండలంలోని దేవిశెట్టిపల్లి గ్రామంలో ఆయన పర్యటించి ఓటర్లను కలుసుకొన్నారు. వైఎస్ హయాంలో రాష్ట్రాన్ని దోచుకతిన్నారని ఆరోపించారు. ప్రజల సొమ్మును దిగమింగి కోట్లకు పడగలెత్తారని, ఆ అక్రమ సంపాదనతో నేడు జగన్ ముఖ్యమంత్రి పీఠంపై కన్నువేశారని విమర్శించారు. వేలాది ఎకరాలను దోచుకతిన్న జగన్‌లాంటి వ్యక్తికి పట్టం కట్టినా, ఆ పార్టీకి ఓటు వేసినా రాష్ట్రాన్ని మరింత దోచుకతింటారని, దీనిని గుర్తించుకొని ప్రజలు సరైన నిర్ణయం తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో నీతివంతమైన పాలనను అందించిన ఘనత ఒక్క తెలుగుదేశం ప్రభుత్వానిదేనన్నారు. పేద ప్రజలకు బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరిగింది తెలుగుదేశం పార్టీ వల్లనేన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని, ధరలు పెరిగి ప్రజలు బాధలు పడుతుంటే విద్యుత్ చార్జీలు పెంచిందని, కరెంటు కోతలు విధిస్తున్నదన్నారు. ఇంతటి ఘోరమైన ప్రభుత్వాన్ని గతంలో ఎన్నడూ చూడలేదన్నారు. సుస్థిర పాలన అందించే టిడిపికి ఓట్లు వేసి తనను గెలిపించాలని కోరాడు.

● కావలి డివిజన్‌లో

గ్యాస్ సిలిండర్లకు కటకట!



కావలి డివిజన్‌లో గ్యాస్ సరఫరా సక్రమంగా జరగకపోవడంతో పలు ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్యాస్ బుక్ చేసుకొని 40రోజులు దాటుతున్నా సిలిండర్లు సరఫరా చేయకపోవడం, వినియోగదారులకు సక్రమంగా సమాధానం చెప్పకపోతుండడంతో డివిజన్‌లోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా బోగోలు, జలదంకి, దగదర్తి మండలాల్లో ఈ సమస్య అధికంగా వుంటోంది. ఎక్కువమంది హెచ్‌పి గ్యాస్ వినియోగదారులే. దాదాపు 8వేల కనెక్షన్లు వున్నాయి. ఈ మండలాల్లో నెలకు 12 లోడ్లు అవసరం కాగా కేవలం ఐదు లోడ్లు మాత్రమే సిలిండర్ల సరఫరా చేస్తుండడంతో గ్యాస్ సమస్య తీవ్రంగా వుంది. బుక్ చేసినా సకాలానికి సిలిండర్లు అందకపోతుండడంతో గ్యాస్ ఏజన్సీల చుట్టూ తిరగాల్సి వస్తోందని వినియోగదారులు వాపోతున్నారు. పౌరసరఫరాలశాఖ అధికారులు ఇటీవల ఈ మండలాల్లో వినియోగదారుల సమావేశాలు ఏర్పాటు చేసి సమస్యలుంటే ఒక్కఫోన్ చేస్తే చాలు తక్షణం పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు తప్ప తర్వాత ఎవ్వరూ వీరి సమస్యలు పట్టించుకొన్నవారే లేకుండాపోయారు.

రైతులకు సేవ చేస్తా!

కిసాన్ సెల్ నేత మధుబాబు



రైతులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించేందుకు తన వంతు కృషి చేస్తానని సోమశిల ప్రాజెక్టు కమిటీ చైర్మన్, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కండ్లగుంట మధుబాబునాయుడు తెలిపారు. ఆయనకు జిల్లా అధ్యక్ష పదవి వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకొని బిట్ర గుంటలో రైతులు ఘన సన్మానం చేశారు. యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మేకల శ్రీనివాసులు మాట్లాడుతూ మధుబాబు రైతులకు చేసిన సేవలను గుర్తింపుగా ఈ పదవి లభించడం అభినందనీయం అన్నారు. భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిష్టించాలని కోరారు పలువురు వక్తలు. సన్మాన గ్రహీత మధుబాబు నాయుడు మాట్లాడుతూ తనకు ఈ పదవి రావడానికి కారణం రైతులేనన్నారు. ఇందుకు సహకరించిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

కావలి కాంగ్రెస్‌లో రచ్చ!

గందరగోళంలో కార్యకర్తలు

కావలి నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీలో ఇరువురు మాజీ శాసనసభ్యుల మధ్య నెలకొన్న విభేదాలు కార్యకర్తలను గందరగోళ పరుస్తున్నాయి. నియోజకవర్గంలో మాగుంట పార్వతమ్మ, విష్ణువర్ధన్‌రెడ్డి మధ్య సఖ్యత కొరవడింది. గత కొంతకాలంగా ఎవరికి వారు ఎడమొగం, పెడమొగంగా వ్యవహరిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల కావలిలో నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేసినప్పటికి ఈ నేతల మధ్య వుండే విభేదాల కారణంగా సమావేశం రద్దయ్యింది. 2009 నుంచి పార్వతమ్మ కావలి నియోజకవర్గంతో అంటీ ముట్టనట్లు వ్యవహరిస్తున్నారు. విష్ణు జగన్ పార్టీలోకి వెళ్లడంతో ఆమెకు ఇన్‌ఛార్జ్ బాధ్యతలు అప్పగించారు. తిరిగి విష్ణువర్ధన్‌రెడ్డి కాంగ్రెస్‌లోకి రావడంతో ఇద్దరి మధ్య సఖ్యత కొరవడింది. కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసిన విష్ణు పార్వతమ్మను ఆహ్వానించగా, ఆమె అందుకు నిరాకరించిందట, దీంతో విష్ణు మంత్రి రామనారాయణరెడ్డిని సంప్రదించగా ఆయన నుంచి సరైన సమాధానం రాకపోయేసరికి ఖంగుతిన్న విష్ణు సమావేశాన్ని రద్దు చేసి హైదరాబాద్ వెళ్లిపోవడం చర్చనీయాంశమయ్యింది.

వెంకటగిరిలో తాగునీరు కలుషితం!

అనారోగ్యం పాలవుతున్న జనం

వెంకటగిరి పట్టణంలో తాగునీరు కలుషితం అవుతుండడంతో ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. పట్టణంలో షుమారు 52వేల మంది జనాభా వున్నారు. వీరికి ఒక్కొక్కరికి 70లీటర్ల నీటిని అందించాల్సి వుండగా యాభై శాతం మేర నీటిని అందించలేకపోతోంది మునిసిపాలిటీ. ఈ సమస్యను అధిగమించేందుకు 2008లో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు మంజూరైనా ఇంతవరకు అది పూర్తికాలేదు. ప్రారంభించిన 18నెలలలోనే ట్యాంకు నిర్మాణం పూర్తి చేయాల్సి వున్నా అధికారులు విఫలం కావడంతో మరో రెండుసార్లు గడువును పొడిగించినా ఇప్పటికి అసంపూర్తిగానే వుంది. మరోవైపు పట్టణంలో త్రాగునీటి కష్టాలు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. అరకొర నీటిని విడుదల చేస్తున్న పైపులు చాలాచోట్ల దెబ్బతిని వుండడం, పగిలిపోయివుండడంతో వాటిలో మురుగునీరు చేరి నీరు కలుషితం అవుతోంది. ఈ నీటినే త్రాగాల్సి రావడంతో ప్రజలు అతిసార బారినపడి ఆస్పత్రుల్లో చికిత్స తీసుకోవాల్సి వస్తోంది. ప్రధానంగా తూర్పువీధి, చాకలివీధి, గాజుల వీధి ప్రాంతాలలో అతిసార ప్రబలడంతో పలువురు మంచం పట్టారు. మరోవైపు పట్టణంలో త్రాగునీటి బోర్లు 220 వున్నప్పటికి ఒక్కటీ పని చేయడం లేదు. మరమ్మత్తులకు నోచుకోకపోవడం, ట్యాంకుల ద్వారా నీటి సరఫరా అస్తవ్యస్తంగా వుండడంతో వెంకటగిరి ప్రజలు నీటి కష్టాలు ఎదుర్కోవాల్సి వస్తోంది.

కావలిలో ప్రమాదకరంగా రోడ్డు మలుపులు!

● ప్రమాదాల పాలవుతున్న వాహన చోదకులు

కావలి పట్టణంలో వివిధ ప్రాంతాలలో గల రోడ్డు మలుపులు ప్రమాదకరంగా మారాయి. రోడ్డు గుంటలుపడి వుండడంతో ఈ మలుపుల వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతుండడంతో పలువురు ఆందోళన చెందుతున్నారు. పట్టణంలో ఉదయగిరి రోడ్డు వంతెన వద్ద, కూరగాయల మార్కెట్, వడ్డిపాళెం, తుమ్మలపెంట రోడ్డు వద్ద వుండే మలుపులు ప్రమాదాలకు కారణమవుతున్నాయి. వివిధ ప్రాంతాలలో రోడ్లు దారుణంగా దెబ్బతిని వున్నాయి. దీనికితోడు త్రాగునీటి పైపులైన్ల మరమ్మత్తుల కోసం పలుచోట్ల రోడ్లను త్రవ్వేశారు. అక్కడ ఎలాంటి బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో రాత్రి సమయాల్లో వాహనాలపై వెళ్లే వారు ఆ గుంటల్లో పడి ప్రమాదాలకు గురౌతున్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో వుంచుకొనైనా రోడ్డు మలుపుల వద్ద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని, పైపులైన్ల కోసం త్రవ్విన గుంటలను పూడ్చివేయాలని స్థానికులు కోరుకొంటున్నారు.

చతుర్థ వర్ధంతి



ఈ లోకం నుండి
అర్ధాంతరంగా
నిష్క్రమించిన
మిమ్మల్ని సదా
స్మరించుకుంటూ...

కీ॥శే॥ కసివరాజు సీతారామయ్యనారావు గారు
Asst.Dir.of Agri. (Retd)
జననం : 03-03-1942
మరణం : 26-04-2008

భార్య
కసవరాజు వేంకట పార్వతి

కుమారులు - కోడళ్లు
కసివరాజు వేంకట రమణారావు - గంగాభవాని
కసివరాజు వేంకట సుబ్రహ్మణ్యం - జయలక్ష్మి

అల్లుడు - కుమార్తె
పోతరాజు రమేష్‌బాబు - వేంకట లలితకుమారి

మనుమలు - మనవరాలు
కృష్ణప్రదీప్, ప్రణయ్‌కుమార్, లక్ష్మీహిమజ, శ్రేయస్, సుమన్, శ్రీకర్

● ప్రపంచంలో ఏ మారుమూల ప్రదేశం మీదనైనా

దాడి చేసే సామర్థ్యం సూర్య క్షిపణి సొంతం!

చైనా పొగరు దిగుతుంది

16వ పేజీ కొరవ

మీద కూడా దాడి జరపవచ్చు. ప్రపంచంలోని మారు మూల ప్రదేశాలన్నీ వారి క్షిపణులకు అందు బాటులో వున్నాయంటే, ఈ విషయంలో చైనా ఎంత ముందు అడుగు వేసిందో అర్థం చేసుకో వచ్చు. చైనాలోని బీజింగ్ నగరం నుంచి మన దేశంలోని సుదూర నగరం కొచ్చిన్‌కు మధ్య వున్న దూరం కేవలం 5193 కిలోమీటర్లు మాత్రమే. అంటే భారతదేశంలోని ఏ నగరాన్నైనా ధ్వంసం చేయగల శక్తి చైనాకు సమకూరి వుంది. వారి నుంచి మనల్ని మనం కాపాడుకోవాలంటే, వారి దేశంలోని నగరాలను ధ్వంసం చేసే శక్తి మనమూ సంతరించుకోవడం ఒక్కటే మార్గం. సమవుజ్జీ అని నిర్ధారణ అయితే, ఏ శత్రువు కూడా తొందరపడి ముందుకు అడుగులేయడన్నది యుద్ధ నీతి. అందువల్లనే మన శాస్త్రవేత్తలు ఎంతో పరిశోధన తర్వాత అగ్ని-5 రకం క్షిపణి తయారు చేశారు.

ఇప్పుడు చైనాకు భయం

ఈ ప్రయోగం తర్వాత చైనా నేతల భాష మారి పోయింది. ధోరణిమారి పోయింది. బెదరిం పులు ఆగి పోయాయి. స్నేహహస్తం చాచే పరిస్థితి



ధనుష్ క్షిపణి.

ఏర్పడింది. భారతదేశం అంటే మొదటి నుంచీ చైనాకు ఎగతాళి. 1960 దశకంలో జరిగిన యుద్ధంలో మనల్ని ఓడించిన నాటి నుంచి వారు మనల్ని చాలా తేలిక భావంతో చూస్తున్నారు. హిమాలయ పర్వత శ్రేణులలోని అకసైచిన్‌ను స్వాధీనం చేసుకొన్నారు. టిబెట్ సరిహద్దులలో కొన్ని లక్షల చదరపు కిలోమీటర్ల భారతీయ ప్రాం తాన్ని తమ అదుపులో వుంచుకొని వున్నారు. ఇప్పుడు ఏకంగా అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాన్నే తమలో కలుపుకోవాలని చూస్తున్నారు. అందు కోసం పాకిస్తాన్ మీదుగా టిబెట్ వరకు భారత సరిహద్దులలో అత్యంత ఆధునిక రోడ్డు, రైలు మార్గాలు నిర్మించారు. పాక్ ఆక్రమిత భూభా గంలో వారి క్షిపణి కేంద్రం నెలకొల్పారు. ఇంత కాలం చైనా దురాగతాలను నిస్సహాయంగా భరిం చడం తప్ప సరైన సమాధానం చెప్పే స్థితిలో భారతసేనలు లేవు. కానీ అగ్ని-5 క్షిపణితో ఆ అవమానాలు తప్పుతాయి. మన శాస్త్రవేత్తలు ఆ క్షిపణి సామర్థ్యం ఐదు వేల కిలోమీటర్లని ప్రకటిం చారు. కానీ చైనా మాత్రం అది నిజం కాదు, అగ్ని-5కు ఎనిమిది వేల కిలోటమీటర్ల దూరం ప్రయాణించగల్గిన సామర్థ్యం వుందని ప్రకటిం చింది. ఈ క్షిపణితో చైనా ఒక్కటే కాదు, చాలా భాగం ఐరోపా దేశాల మీద దాడి చేయగల శక్తి భారత దేశానికి సమకూరిందని ప్రచారం చేస్తు న్నారు చైనా నేతలు. తద్వారా భారతదేశం మీద పాశ్చాత్య దేశాల ఒత్తిడి పెంచాలన్నది వారి దురా లోచన. ఏది ఏమైనా మనమూ చైనాను భయపెట్టే

క్షిపణి రెండు రకాలు

క్షిపణులు ప్రధానంగా రెండు రకాలు. మొదటిది బాలిస్టిక్ మిస్సైల్, రెండవది క్రూయిజ్ మిస్సైల్. బాలిస్టిక్ మిస్సైల్ అంటే ఎగిరే బంతి వంటిది. ఒకసారి దాన్ని ప్రయోగించిన తర్వాత నిప్పులు చిమ్ముకుంటూ నింగికెగిసి, తన లక్ష్యం మీద నిప్పు ముద్ద వలె పడిపోతుంది. బాలి స్టిక్ మిస్సైల్స్ పొడవాటి గొట్టం రూపంలో వుం టాయి. ఆ గొట్టం నిండా ఇంధనం వుంటుంది. గొట్టం క్రింది భాగంలో ఇంజిన్, దాని గమనాన్ని నిర్దేశించే నియంత్రణ పరికరాలు వుంటాయి. గొట్టం పైభాగంలో ప్రయాణించవలసిన గమ్యాన్ని నిర్ణయించే పరికరం. దాని పైభాగంలో బాంబు అమర్చి వుంటాయి. ఒకసారి ఇంజిన్ స్టార్ చేసిన తర్వాత క్షిపణి నిప్పులు చిమ్ముకొంటూ నింగికి ఎగస్తుంది. గొట్టంలో వుండే ఇంధనం మొత్తం మండిపోయేంత వరకు ప్రయాణిస్తుంది. ఆ తర్వాత గాలిలో ఎగురవేసిన బంతి వలె క్రిందపడి పోతుంది. ఇవి భూమి వాతావరణం దాటి రోదసి లోకి దూసుకవెళ్లి అక్కడ నుంచి తిరిగి భూమి మీదకు ప్రయాణిస్తాయి. దానివల్ల మన నెత్తిన పడబోయే కొన్ని నిముషాల ముందు వరకు దాన్ని ఏ రాడార్ కూడా కనిపెట్టలేదు. బాలిస్టిక్ మిస్సై ల్‌ను భూమి మీద నుంచి సముద్రం అడుగు నుంచి, ఆకాశం నుంచి, నడిచే రైలు లేదా లారీ వంటి వాహనం నుంచి, చివరకు భూమి అడు గులో పాతిపెట్టిన నేలమాళిగల నుంచి కూడా ప్రయోగించవచ్చు.

క్రూయిజ్ మిస్సైల్ అంటే పైలెట్ రహిత విమానం వంటిది. వీటిని విమానాల వలెనే నడప వచ్చు. బాలిస్టిక్ మిస్సైల్‌ను ప్రయోగించే సమయం లోనే దాని లక్ష్యాన్ని నిర్దేశించాలి. కానీ క్రూయిజ్ మిస్సైల్ గాలిలోకి ఎగిరిన తర్వాత కూడా అది వెళ్లే దిక్కు, వేగం, చేరుకోవాల్సిన లక్ష్యం వంటివాటిలో మార్పు చేర్పులు చేయవచ్చు. క్షిపణిలోనే అందుకు తగిన పరికరాలుంటాయి. రాడార్లకు అందకుండా చాలా తక్కువ ఎత్తులో కూడా ఇవి ప్రయాణించ గలవు.

స్థాయికి చేరుకొన్నాము. దీనివల్ల రెండు దేశాల మధ్య సరిహద్దు సమస్యలు చాలా వరకు ఉపశ మిస్తాయనడం నిజం. అగ్ని-5 వల్ల ప్రధానంగా కలుగుతున్న ప్రయోజనం ఇదే.

అగ్ని శ్రేణి

అగ్ని శ్రేణిలో మొదటి క్షిపణి 1991లో తయారు చేసి పరీక్షించారు. దేశ రక్షణలో ఇవి నిర్వహించబోయే కీలక పాత్రను అర్థం చేసుకొన్న ప్రధాని పివి.నరసింహారావు, సాధారణ రక్షణ పరిశోధనల నుంచి వీటిని బయటకు తెచ్చి, కేంద్ర బడ్జెట్‌లో ప్రత్యేక నిధుల కేటాయింపు జరిపే ఏర్పాటు చేశారు. ఇందులో ఇప్పటివరకు ఐదు రకాల క్షిపణులు తయారయ్యాయి. అగ్ని-1 మధ్య తరహా బాలిస్టిక్ మిస్సైల్. దీని సామర్థ్యం 700 నుంచి 1200 కిలోమీటర్లు. అగ్ని-2 – 2500 కిలో మీటర్ల వరకు ప్రయాణిస్తుంది. అగ్ని-3 ప్రయాణ దూరం 3వేల కిలోమీటర్లపైన. అగ్ని-4 మనం తయారు చేసిన మొదటి ఖండాంతర క్షిపణి. ఇది 3700 కిలోమీటర్ల దూరం వెళ్లగలుగుతుంది. అగ్ని-5 ఇప్పుడు ప్రయోగించినది. దీని శక్తి మన శాస్త్రవేత్తలు చెప్పడం 5వేల కిలోమీటర్లని. కానీ చైనా నిపుణులు దీని సామర్థ్యం 8వేల కిలో మీటర్లకు పైమాట అని చెప్తున్నారు. అగ్ని-6 మీద



రాకెట్ లాంచర్ పినాక.

పరిశోధనలు జరుగుతున్నాయి. అవి ఫలిస్తే, 16వేల కిలోమీటర్ల దూరం అంటే, అమెరికా మీద కూడా దాడి చేయగల సామర్థ్యం భారతదేశానికి లభిస్తుంది.

సాగరిక

సబ్‌మెరైన్ల నుంచి ప్రయోగించగల క్షిపణి – సాగరిక. 2010 నుంచి దీన్ని మన నావికాదళం వాడుతున్నది. ఇటీవల రష్యా నుంచి బాడుగ పద్ధ తిలో తీసుకొన్న అణుశక్తితో నడిచే సబ్‌మెరైన్ కోసం దీన్ని ప్రత్యేకంగా తయారు చేశారు. సముద్ర గర్భంలో నుంచే 700 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాన్ని ఛేదించగల శక్తి వుంది దీనికి.

బ్రహ్మోస్

నేల, ఆకాశం, సముద్ర గర్భాలు మూడింటి నుంచి ప్రయోగించగల, ప్రపంచంలోనే అత్యంత వేగం కల్గిన క్రూయిజ్ మిస్సైల్ – బ్రహ్మోస్. రష్యా సహకారంతో దీన్ని తయారు చేశారు. మన దేశం లోని బ్రహ్మపుత్ర, రష్యాలోని మోస్కువా నదుల పేర్లు కలిపి బ్రహ్మోస్ అని నామకరణం చేశారు. అయితే



పృథ్వి క్షిపణి.

మన పురాణాలలోని బ్రహ్మాస్త్రాన్ని తలపించే పేరునే ఈ రకంగా పెట్టారన్న వాదన కూడా వుంది. అమె రికా వద్ద వున్న తొహహ్వోక్ క్షిపణి కంటే మూడురెట్ల అధిక వేగం దీని ప్రత్యేకత. దీన్ని మరింత ఆధునీక రించి, శబ్ద వేగానికి ఏడు రెట్ల వేగంతో తీర్చిదిద్దే పరిశోధనలూ జరుగుతున్నాయి. కాల్బలం, వాయు సేన, నావికాదళాలు మూడూ ఒకేరకం క్షిపణిని వాడే అరుదైన ఘనత మన దేశానికి తెచ్చి పెట్టింది ఇది. ఇంత ఆధునికత ప్రపంచంలో మరే దేశానికీ లేదు.

ధ్వని వేగం అంటే...?

ధ్వని వేగాన్ని "మాక్" అని పిలుస్తారు. పొడి వాతావరణంలో శబ్దం గంటకు 1236 కిలోమీటర్ల (ఒక్క సెకండుకు 343 మీటర్లు) వేగంతో ప్రయాణిస్తుంది. అంటే మనం మాట్లాడే మాట ఎదుటివాడికి అంత వేగంగా చేరుతుం దన్న మాట. అందువల్లనే నోట్లో నుంచి మాట బయటకు వచ్చిన క్షణమే అవతలవాడికి విన్పిం చడం. అయితే గాలిలో తేమ ఎక్కువగా వుంటే ఈ వేగం మారిపోతుంది.

అదే కాంతి వేగం – సెకండుకు 299,792,458 మీటర్లు. అంటే ఒక గంట వ్యవధిలో దాదాపు వంద కోట్ల కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తుంది కాంతి. ఆ వేగాన్ని అందు కోవడం మానవ మేధస్సుకు ఇప్పట్లో సాధ్య మయ్యే పని కాదు. మానవుడు సృష్టించిన వస్తు వులలోకెల్లా అత్యంత వేగంగా ప్రయాణిస్తున్నవి క్షిపణులే. కానీ వాటి వేగం ధ్వని వేగానికి 3 రెట్లు (గంటకు దాదాపు 4వేల కిలో మీటర్లు) మాత్రమే అధికం. అంతకు మించిన వేగం కల్గిన వస్తువు ఇప్పటివరకు మానవుడు కనిపెట్టలేక పోయాడు.

ఒక్కొక్క క్షిపణి తయారీ ఖర్చు దాదాపు 15కోట్ల రూపాయలు. నేల మీద నుంచి కేవలం 30 అడు గుల ఎత్తులో కూడా ప్రయాణించగలగడం దీని విశిష్టత. దీని ప్రయాణ గమ్యాన్ని కనిపెట్టగల్గిన రాడార్ ఇప్పటి వరకు ఏ దేశమూ తయారు చేసు కోలేక పోతున్నది. అయితే కేవలం 300కిలోమీటర్ల లోపు లక్ష్యాలపైకి మాత్రమే దీన్ని ప్రయోగించ గలుగుతున్నారు. అంత కంటే దూరం వెళ్లలేదిది.

కొరవ 14వ పేజీలో

అవతార పురుషుడు ఆదిశంకరుడు!



తత్వవేత్తగా, ఆధ్యాత్మికవేత్తగా ప్రజల హృదయాలలో శాశ్వతస్థానం సంపాదించుకొన్న మహాత్ముడు ఆదిశంకరుడు. ఆయన్ను సాక్షాత్తు శివునిగా భావిస్తారు. భారతీయులందరూ సంప్రదాయాల పేరుతో, దేవతలపేరుతో అనేక తెగలుగా విడిపోయి కలహించుకొంటున్న రోజుల్లో శంకరాచార్యులు అద్వైత విజయ యాత్రను ఆరంభించాడు. యావత్ భారతదేశాన్ని కాలి నడకన పర్యటించి ఆయా తెగల గురువులు, మతాధిపతులను వాదంలో ఓడించి బుద్ధిజీవులను, మేధావులను అందరినీ తన అద్వైత మార్గంలోకి రప్పించుకొని ఏకతాటిపై నడిపించి జగద్గురువుగా ప్రసిద్ధినొందాడు. ఎవరి బోధలు లౌకిక, ఆధ్యాత్మిక జీవితాలను ప్రభావితం చేసి మహోన్నత లక్ష్యం వైపు నడిపిస్తాయో వారే జగద్గురువులు. ద్వాపర యుగంలో శ్రీకృష్ణుడు జగద్గురువు అయితే కలియుగంలో ఆదిశంకరుడు ఆ స్థానాన్ని పొందాడు.

కేరళ రాష్ట్రంలోని పూర్ణానదీ తీరంలో గల కాలడి అనే గ్రామంలో ఆర్యాంబ దంపతులకు శంకరవర ప్రసాదంగా జన్మించాడు. 32 సంవత్సరాలు మాత్రమే జీవించిన ఆయన ఎనిమిదిఏళ్లకే చతుర్వేదాలను, 12 ఏళ్లకే సమస్త శాస్త్రాలను చదివాడు. 16సంవత్సరాలకు ప్రస్థాన త్రయమైన ఉపనిషత్తులకు, బ్రహ్మసూత్రాలకు, భగవద్గీతకు భాష్యాలను రచించి జగద్గురువు స్థానానికే వన్నె తెచ్చాడు. చిన్న వయస్సులోనే సన్యాసాన్ని స్వీకరించి నర్మదా నదీ తీరాన వున్న శ్రీ గోవిందపాదులును గురువుగా చేసుకొని అద్వైత బ్రహ్మతత్వాన్ని పొందాడు. కులాని కన్నా గుణానికే ప్రాధాన్యమిచ్చిన విజ్ఞుడు శంకరుడు. బ్రహ్మజ్ఞాన సంపన్నుడు పంచముడైనా, బ్రాహ్మణుడైనా నాకు గురువే అన్నాడాయన తన మనీష పంచకంలో. ఈ గుణ గ్రహణ పరాయణత్వమే ఆయనకు అసంఖ్యాక శిష్యకోటిని సమకూర్చి పెట్టింది.


మనం ఏ భగవంతుడికి నమస్కరించినప్పటికీ దాన్ని స్వీకరించేవాడు ఒక్కడే అన్న ఆర్షవాణిని త్రికరణ శుద్ధిగా విశ్వసించినవాడు ఆదిశంకరాచార్యులు. శంకరుని జననంలోనే పరమార్థం, విశ్వశ్రేయస్సు వుంది. ఈ శరీరం పరోపకారం కోసమే అన్న ఆర్యోక్తికి ఆదర్శంగా నిలిచాడు. ఒకనాడు ఆయన బిక్షాటన చేస్తుండగా బిక్ష సమర్పించేందుకు ఏమీ లేక బాధపడుతుండిన ఒక గృహిణి ఒక ఉసిరికాయను ఇస్తుంది. వారి బీదరికాన్ని చూసి చలించిపోయిన ఆయన సకల సంపదలకు అధిష్టాన దేవత అయిన లక్ష్మీదేవిని కనకధారాస్తోత్రంతో స్తుతించి వారి ఇంట్లో బంగారు ఉసిరికాయల వర్షాన్ని కురిపించాడు. ఎన్నో రచనలు చేశాడు. భాష్యాలు, వివేక చూడామణి, భజగోవిందం, శివానందలహరి, సౌందర్యలహరి తదితర రచనలు చేసి అందరికీ అభిమానాన్ని చూరగొన్న మహానుభావుడు శంకరుడు. ఆయన తన 32వ ఏట కేదారనాథ క్షేత్రంలో భౌతిక శరీరాన్ని వీడినట్లు చెబుతారు.



షుగర్ వ్యాధిగ్రస్తులకు
సంజీవని జెరిటిన్-డి


ట్రంకురోడ్డు

మళ్లీ ఘంటసాల




మధుర గాయకుడు పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు విగ్రహావిష్కరణ కార్యక్రమం నగరంలో రెండవసారి జరగడం చర్చనీయాంశమయ్యింది. గత ఏడాది ఏప్రెల్ 14తేది కస్తూరిబా కళాక్షేత్రంలో ఘంటసాల విగ్రహాన్ని ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఆవిష్కరించారు. కాని విగ్రహంలో ఘంటసాల పోలికలు లేవని ఆయన చెప్పడంతో విగ్రహాన్ని ఏర్పాటు చేసిన దాత కలత చెందారు. వెనువెంటనే మరో విగ్రహ ఏర్పాటుకు పని మొదలయ్యింది. ఈసారి చేయి తిరిగిన శిల్పి రాంబాబు ఘంటసాల విగ్రహాన్ని అద్భుతంగా మలిచారు. 23తేది నుంచి కస్తూరిబా కళాక్షేత్రం ముందు ఘంటసాల వారు కొట్టొచ్చినట్లు కనపడతారు. ఘంటసాల విగ్రహ ఏర్పాటుతోపాటు కస్తూరిబా కళా క్షేత్రం ముందుభాగం కూడా మంచి పెయింటింగ్‌తో అలరిస్తుంది.

పంట రెడ్డికి జై...



నెల్లూరు పార్లమెంటు స్థానానికి జరుగుతున్న ఉపఎన్నికల్లో అగ్రకులం 'రెడ్డి'లోని వివిధ ఉపవర్గాలపై చర్చ జోరందుకుంది. జిల్లాలో పంట రెడ్ల ప్రాబల్యం ఎక్కువ. ఈ వర్గానికి చెందిన తిక్కవరపు సుబ్బరామిరెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. జిల్లాలో పాకనాటి, వడకంటి, కొద్దికాపు, మాటాటి, కుంటి మల్లారెడ్డి, కొండరెడ్లతోపాటు మరో 50 వర్గాలవారు ఉన్నారు. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కొద్దికాపులు వర్గానికి చెందినవాడు. వైఎస్ఆర్ కాంగ్రెస్ అభ్యర్థి మేకపాటి రాజమోహన్‌రెడ్డి, తెలుగుదేశం అభ్యర్థి వంటేరు వేణుగోపాలరెడ్డిలు పాకనాటి రెడ్లు. మొత్తానికి నెల్లూరు పార్లమెంట్ స్థానానికి ఎన్నిక 'రెడ్డి' కులస్తులలోనే పెద్ద చీలిక తెస్తుందనడం నిజం.

హుండీని ఊడ్చేశారు!




నెల్లూరు నగరంలోని హుండీ కలెక్షన్ బాగుండే దేవాలయాల్లో దాని తాళాలు తీసి డబ్బులు నొక్కేసే రకం సిబ్బంది కొందరున్నారు. ఈ వ్యవహారం దేవస్థాన పాలక వర్గాలందరికీ తెలుసు. కాని రాజరాజేశ్వరమ్మ దేవస్థాన ప్రాంగణంలోని గాయత్రీ అమ్మవారి దేవస్థానంలో హుండీని ఉట్ర ఉడియంగా ఊడ్చిపారేశారు. కాని ఈ వ్యవహారమై పోలీసులకు ఫిర్యాదు చేయకుండా ఈ ఆలయ వ్యవహారాలు చూసే నేత తన పలుకుబడి ప్రయోగించడం వెనుక దాగిన మర్మంపై ట్రంకురోడ్డులో విస్తృత చర్చ జరుగుతోంది. దేవుని సొమ్ముకే రక్షణ లేకుండా పోయిందే? కలికాలం మరి!!

రెవిన్యూ లీలలు



రెవిన్యూ అధికారులు తిమ్మిని బమ్మి చేయగల సమర్థులు. మద్యం బినామీల గుట్టురట్టు చేయను ఎసిబి తెల్ల రేషన్ కార్డు దారుల వివరాలు, వారి చిరునామాలు ఇవ్వమని పౌర సరఫరాల శాఖాధికారులను కోరింది. బినామీ పేర్లతో షాపులు నిర్వహిస్తున్న వారి వివరాలను సేకరించమని పౌరసరఫరాల శాఖ రెవిన్యూ అధికారులను కోరింది. పది రూపాయలు విదిలిస్తే ఏమైనా వ్రాసివ్వగల సమర్థులు విఆర్వోలు. తెల్లకార్డులు వున్న 173 మంది బ్రాందీ షాపులు నిర్వహిస్తున్నారని లెక్క తీసినా 131 మంది ఆ చిరునామాల్లోనే లేరని తేల్చి చెప్పేయడంతో అటు ఎసిబి, ఇటు పౌరసరఫరాల శాఖల గొంతులో పచ్చి వెలక్కాయపడినట్లయ్యింది.

మతలబు ఏమిటి?



ఎవరైనా పార్టీ మారడానికి ఏదో ఒక కారణముంటుంది. ఎటువంటి కారణం లేకుండా బాలాజీనగర్ ప్రాంత కాంగ్రెస్ నేత, వికాస్ స్కూల్ నిర్వాహకుడు కర్తం ప్రతాప్‌రెడ్డి పార్టీ మారడం చర్చనీయాంశమయ్యింది. ప్రతాప్ రూరల్ ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డికి గట్టి మద్దతుదారు. ఆయన కూడా ప్రతాప్‌ను అభిమానించేవాడు. రేపటి కార్పొరేషన్ ఎన్నికల్లో బాలాజీనగర్ ప్రాంతం నుంచి కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్‌గా ప్రతాప్ పోటీ చేస్తాడని సంవత్సరం క్రితం ప్రకటించాడు. అటువంటి ప్రతాప్ సడన్‌గా 'జై జగన్' అనడం వెనుక మతలబు ఏమిటన్నది అందరికీ కల్గుతున్న సందేహం. దీనికి ప్రతాప్‌నే సమాధానం చెప్పాలి.

వారఫలాలు

తేది 28-04-2012 నుండి 4-05-2012 వరకు మేషంలో రవి, గురువులు; వృషభంలో శుక్ర కేతువులు; సింహంలో కుజుడు; తులలో శని; వృశ్చికంలో రాహువు; మీనంలో బుధుడు; మిథున, కర్కాటక, సింహ, కన్యలలో చంద్రుడు సంచరిస్తారు.

పంచాంగం

29తేది గురుమూఢమి ప్రారంభం.
1తేది వాసవీ జయంతి, వీరబ్రహ్మేంద్రస్వామి జయంతి.
2తేది మోహినీ ఏకాదశి తిథి. అన్నవరం సత్యనారాయణస్వామి కళ్యాణం.
3తేది పరశురామ జయంతి.
4తేది డొల్లు కర్తరి ప్రారంభం. తిథి ధ్వయం.

శుభ ముహూర్తాలు

28తేది సీమంత, అన్నప్రాసనాది శుభకార్యాలకు సుముహూర్తాలున్నాయి.

ఏప్రిల్ తిథులు

వైశాఖ శుద్ధ

28	శని	సప్తమి	రా 03.18	గం.ల.వ
29	ఆది	అష్టమి	రా 03.21	గం.ల.వ
30	సోమ	నవమి	రా 02.35	గం.ల.వ

మే తిథులు

1	మంగళ	దశమి	రా 01.02	గం.ల.వ
2	బుధ	ఏకాదశి	రా 10.45	గం.ల.వ
3	గురు	ద్వాదశి	సా 07.52	గం.ల.వ
4	శుక్ర	త్రయోదశి	సా 04.31	గం.ల.వ

అక్కరాజు బాలసుబ్రహ్మణ్యం
7/34, డిఎస్ఆర్ నగర్, నవలాకులతోట, నెల్లూరు – 2. సెల్: 95819 76599.

మేషం
అశ్వని, భరణి, కృత్తిక 1 పా

వృత్తి, వ్యాపార, ఉద్యోగాలలోని వారు ఎంత శ్రమపడినా ఫలితాలు సామాన్యంగానే వుంటాయి. విద్యార్థులకు మానసిక ఒత్తిడి పెరుగుతుంది. వ్యవసాయ రంగంలోని వారికి మానసిక ప్రశాంతత వున్నప్పటికీ శారీరక ఒత్తిడి పెరుగుతుంది. వివాహాది శుభకార్యాలకు నూతన వస్త్రాభరణాలు కొంటారు. కళా, క్రీడా రంగాలలోని వారికి అన్నింటా విజయం. రాజకీయ రంగంలోని వారికి ప్రతికూలం.

వృషభం
కృత్తిక 2,3,4 పా. రోహిణి, మృగశిర 1,2 పా

చేసే పనులందు, ఇంటాబయట సంయమనం అవసరం. వివాదాలకు పోరాదు. ఉద్యోగులు పై అధికారులతో జాగ్రత్త వహించాలి. ఆర్థిక అవసరాలు ఏర్పడతాయి. వృత్తి, వ్యాపార రంగాలలోని వారికి సామాన్యం. వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్త వహించాలి. కళా, క్రీడా రంగాలలోని వారికి ఆటంకాలు ఏర్పడినా ఆశించిన ఫలితాలు పొందుతారు. రాజకీయవాదులు జాగ్రత్తలు పాటించాలి.

మిథునం
మృగశిర 3,4 పా. ఆర్ద్రపునర్వసు,1,2,3 పా

ఆశించిన పనులు పూర్తయినప్పటికీ ఖర్చులు కూడా వుంటాయి. గతంలో చేసిన రుణాలు కొంతవరకు పూర్తికాగలవు. ఉద్యోగులకు పై అధికారుల అనుకూలత వుంటుంది. వృత్తి, వ్యాపార రంగాలలోని వారు క్రమేణా సమస్యల నుండి బయటపడగలరు. వ్యవసాయం చేసేవారికి అనుకూలంగా వుంటుంది. కళా, క్రీడా రంగాలలోని వారికి వూహించని ఖర్చులు, అనుకోని సమస్యలు వుంటాయి.

కర్కాటకం
పునర్వసు 4 పా. పుష్యమి, ఆశ్లేష

శుభాశుభమిశ్రమంగా వుంటుంది. అయితే గతవారం కంటే మేలని పిస్తుంది. విద్యార్థులు నూతనోత్సాహంతో ముందుకు పోగలరు. వ్యవసాయ రంగంలోని వారికి ఆర్థికంగా బాగుంటుంది. కళా, క్రీడా రంగాలలోని వారు తలపెట్టిన పనులు పూర్తయి, పేరు ప్రఖ్యాతులు పొందగలరు. రాజకీయలలోని వారికి గతంలో ఏర్పడిన ఇబ్బందులు తొలగి, వాయిదా పడిన పనులు పూర్తికాగలవు.

సింహం
మఖ, పుబ్బ ఉత్తర 1 పా

తలపెట్టిన పనులు పూర్తి చేయగలరు. కృషికి తగిన ఫలితం వుంటుంది. వృత్తి, వ్యాపార వర్గాలకు ఆశించినంత ఆదాయం వుండదు. మనోవిచారం పెరుగుతుంది. విద్యార్థులకు కొంత నిరాశ. తద్వారా మానసిక ఒత్తిడి, అనారోగ్య సూచనలు వుంటాయి. వ్యవసాయ చేసే వారికి ఖర్చులు అధికంగా వున్నా తగిన ప్రయోజనం పొందగలరు. రాజకీయ నాయకులకు భవిష్యత్ ప్రణాళికలకు అనువైన కాలం.

కన్య
ఉత్తర 2,3,4పా, హస్త, చిత్తా 1, 2 పా

అతి కష్టం మీద పనులు పూర్తిచేస్తారు. ఇంట్లో బంధుమిత్రుల ఒత్తిడి అధికం కాగలదు. ఆదాయం కంటే ఖర్చులు అధికంగా వుంటాయి. వృత్తి, వ్యాపారస్తులకు అనుకూలమైన వారం. ఉద్యోగులకు పై అధికారుల తాకిడి అధికంగా వుంటుంది. వ్యవసాయ, కళా, క్రీడా రంగాలలోని వారికి అనుకున్న పనులు పూర్తికాగలవు. రాజకీయ నాయకులకు మానసిక అసంతృప్తి, చిక్కు సమస్యలు ఏర్పడతాయి.

తుల
చిత్తా 3,4 పా, స్వాతి, విశాఖ 1,2,3 పా

తలపెట్టిన అన్ని పనులకు తరచూ ఆటంకాలు ఏర్పడతాయి. అంతగా అనుకూలమైన వారం కాదు. రుణాలు తీసుకొనేటప్పుడు, ఇచ్చేటప్పుడు ఇతరులకు హామీలు ఇవ్వకూడదు. వృత్తి, వ్యాపార, ఉద్యోగ రంగాలలోని వారికి పై అధికారుల ఒత్తిడి అధికంగా వుంటుంది. కుటుంబ వ్యక్తులతో విరోధాలు పెంచుకోక వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం మంచిది.

వృశ్చికం
విశాఖ 4 పా, అనూరాధ, జేష్ఠ

అనుకూలతలు క్రమక్రమంగా పెరుగుతాయి. సమస్యలు పరిష్కరింపబడి కుటుంబ వ్యక్తుల ఆప్యాయతలు పెరుగగలవు. వృత్తి, వ్యాపార, ఉద్యోగాలలోనివారు పై అధికారులతో సంయమనం పాటించాలి. ఉన్నత విద్యలకై విద్యార్థులు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. కళా, క్రీడా రంగాలలోని వారికి బాగుంటుంది. రాజకీయ రంగంలోని వారికి ప్రతికూలంగా వుంటుంది.

ధనుస్సు
మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా

చేసే పనులలో శుభాశుభ ఫలితాలుంటాయి. సంతానం కొరకు నూతన విద్యలపై చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తి, వ్యాపారాలలోని వారికి విశేష కృషిచే లాభాలు. ఉద్యోగులకు అధికార వృద్ధి వుంటుంది. వ్యవసాయదారులకు ఆశాజనకంగా వుంటుంది. భూ సంపద, ఆదాయాలు కూడా పెరుగుతాయి. కళా, క్రీడా రంగాలలోని వారికి మిత్రుల సహాయం వల్ల లాభాలు.

మకరం
ఉత్తరాషాఢ 2, 3,4 పా. శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా

తలపెట్టిన పనులు ఆలస్యమగుట, అధిక శ్రమ వుంటాయి. ఉద్యోగులు మార్పులకు ప్రయత్నించకుండుట మంచిది. వ్యవసాయ రంగంలోని వారు తగిన జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం వుంది. కళా, క్రీడా రంగాలలోని వారికి తమ వృత్తులపై పట్టు తగ్గుట, తద్వారా అశాంతి ఏర్పడుతుంది. రాజకీయ నాయకులకు దూర ప్రయాణాలు, నూతన పరిచయాల వల్ల లాభిస్తుంది.

కుంభం
ధనిష్ఠ 3,4 పా. శతభిషం, పూర్వ భాద్ర 1,2,3 పా

ఈ రాశి వారికి ఈ వారం చాలా అనుకూలంగా వుంటుంది. వృత్తి, వ్యాపారాలందు గుర్తింపు, రాణింపు, వ్యవహారానుకూలత వుంటుంది. కాని ఇతరులతో వ్యవహారాలు నడుపునప్పుడు జాగ్రత్త వహించాలి. కళా, క్రీడా రంగాలలోని వారు శక్తికి మించిన కార్యాలలో తలదూర్చవద్దు. మానసిక ఒత్తిడి తగ్గుతుంది. రాజకీయ రంగంలోని వారికి ఒత్తిడి పెరగడంతోపాటు పరోక్ష శత్రువులూ పెరుగుతారు.

మీనం
పూర్వాభాద్ర 4 పా, ఉత్తరాభాద్ర, రేవతి

తలపెట్టిన కార్యాలు పూర్తగుటకు పట్టుదల, కృషి అవసరం. అనవసర కోపావేశాలకు పోవద్దు. ఇతరుల వ్యవహారాలకు దూరంగా వుండండి. వృత్తి, వ్యాపార రంగాలలోనివారు తమ స్వశక్తికే ప్రాధాన్యత ఇవ్వండి. విద్యార్థులకు అనుకూలంగా వుంటుంది. కళా, క్రీడా రంగాలలోని వారికి మిత్రుల సహాయసహకారాలుంటాయి. రాజకీయ రంగంలోని వారు ఇచ్చిన మాట నిలబెట్టుకోలేరు.

ఇంటికి ఒకే రోడ్డు సర్వదా శ్రేష్ఠం!

షేక్ జరీనాసుల్తానా బెంగుళూరు

** ఇంటికి ఎన్ని వీధులుంటే మంచిది?*

ద్విపధం ఆర్థికం, త్రిపధం అనారోగ్యం, చతుర్పధం(చౌరస్తా) ఒత్తిడి ఇలా ఫలితాలున్నాయి. ఏకపథం(ఒకేరోడ్డు) సర్వదా శ్రేష్ఠం.

బి.అరుణకుమారి నెల్లూరు

** సిద్ధాంతి మాటల్ని నమ్మవచ్చా?*

ఏ విషయాన్నీ ఖరాఖండితంగా చెప్పవద్దు. పట్టువిడుపులుంటాయి. మంచీ చెడుల నిర్ణయం వ్యక్తిగతంగాతీసుకొంటేనే మంచిది.

ఎం.పేరిశాస్త్రి జంగారెడ్డిగూడెం

** వృక్షాల్ని నరికివేస్తే మీరు చెప్పే అనర్థాలు జరుగుతాయా?*

వశిష్ఠ, నారద, వాస్తు గ్రంథాల్లో అధ్యయనాలు చూడండి. ఆ అనర్థాలు ఎంత భయంకరంగా ఉంటాయో మీకే అర్థమవుతుంది.

బి.శంతనారెడ్డి మోచర్ల

** నక్షత్ర బలం, ఇతరాలకంటే లగ్న, రాశి బలాలు ఫలాలు గొప్పవా?*

లగ్న, రాశిబలాలు, ఫలాలు బలీయంగా ఉంటే వివాహం చేయవచ్చు.

కె.వెంకటపతినాయుడు పుంగనూరు

** కృష్ణరాయలు జ్యోతిష, వాస్తు శాస్త్రాల్ని నమ్మారు కదా మరి చివరి జీవితం ఎందుకలా అయ్యింది?*

జ్యోతిష, వాస్తులు యాభై శాతం కాగా, విధి యాభైశాతం కదామరి. కర్మను, విధి నిర్ణయాన్ని ఎవరూ తప్పించలేరు.

డి.లక్ష్మీరమణ ఒంగోలు

** అమ్మాయి ప్రేమించిందని వివాహం చేస్తే ఇబ్బంది పడుతోంది.*

ఇంత జరిగాక కొంత సర్దుబాటు అమ్మాయిలోనూ అవసరం. జూలై 28వ తేది వరకూ జాగ్రత్తగా ఉంటే ఆ తర్వాత మంచి రోజులున్నాయి.

ఎం.ప్రశాంతి చెన్నై

** నైరుతి మాస్టర్ బెడ్‌రూంలోకి వెళ్లాలని శాస్త్రం చెబుతోంది కదా?*

తెలివిగల దానివి తల్లీ. నైరుతి బెడ్‌రూం మీ అత్తమామలది. యజమానులు వాళ్లే కాబట్టి మీరు వాయువ్యంలో సర్దుబాటు చేసుకోండి. నెపం 'శాస్త్రం' మీద వేయకండి.

ఎన్.తిరుపతయ్య సికింద్రాబాద్

** ఎంతచేసినా వాడి జీవితానికి నిలకడ లేకుండా పోతుంది.*

మీ వ్యధాతప్త ఉత్తరాన్ని చదివాను. విచారించకండి. సుదర్శన యంత్ర ప్రతిష్ట, పుష్యరాగ ధారణ (ఉచ్ఛ) వేయండి. ఫలితం ఉంటుంది.

వాస్తు సందేహాలు సమాధానాలు

ఆచార్య సుబ్రహ్మణ్య మహర్షి
4వ వీధి, గాయత్రినగర్, ఎ.కె. నగర్ పోస్టు, నెల్లూరు-4.
ఫోన్: 2322345, సెల్: 9490125878.

సి.హెచ్.శ్రీనివాసులు తిరుత్తణి

** మార్జాల దోషం, గ్రహణ దోషం ఇట్లా అనేక దోషాలకు నివారణ మార్గమేది?*

'గార్గ సంహిత'లో మొక్కలు నాటి పెంచి పోషించడం, అన్నదానం, సర్వదోష నివారిణులుగా పేర్కొనబడ్డాయి!

ఎన్.సాల్మన్‌రాజు నెల్లూరు

** 'మఖ' నక్షత్రం నాది. మిథునరాశి అని చెప్పారు.*

మీరు పొరబడి ఉంటారు. మఖ సింహ రాశికి సంబంధిత నక్షత్రం.

ఎం.వెంకటరెడ్డి తిరుపతి

** పొలాల్లో 'వయ్యారి భామ' మొక్క నష్ట హేతువా?*

అవును. అరిష్టం కూడా. వాస్తుపరంగా వ్యవసాయ, గృహక్షేత్రాల పరిధిలో ఆ కలుపు మొక్కలు, తీవ్ర నష్టాన్ని కలుగజేస్తాయి.

పి.హేమంతకుమార్‌రెడ్డి చిత్తూరు

** వీధిపోటుకు యంత్రమా? విగ్రహమా?*

దిక్ కోణాలు, గృహస్థు నక్షత్ర దోషాల్నిబట్టి కొందరికి యంత్రాలు, మరికొందరికి విగ్రహాలు వస్తాయి.

ఎన్.ఆర్.వి.రెడ్డి కలువాయి

** ఓ జ్యోతిష్యుడు 'చేతబడి' జరిగిందని చెప్పాడు.*

చేతబడి ఓ నమ్మదగని మోసం. నమ్మి మోసపోకండి.

• అధికార యంత్రాగాన్ని

భయపెడుతున్న ప్రజాపథం!

16వ తేది నుంచి జిల్లాలో ప్రారంభమైన ప్రజాపథం కార్యక్రమం ఆశించిన ఫలితాలు సాధించలేకపోయింది. ఇటువంటి కార్యక్రమాలకు మొక్కుబడి హాజరు తప్ప గ్రామాల వైపు కన్నెత్తి చూడని అధికార యంత్రాంగం ప్రజలు సంధించే ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక పోతుంది.



నెల్లూరు నగరంలో జరుగుతున్న ప్రజాపథంలో గొర్రెపిల్లలను ఎత్తుకొని గారాబాలకు పోతున్న జంట ఎమ్మెల్యేలు శ్రీధర్‌కృష్ణారెడ్డి, వివేకానందరెడ్డి.

రాష్ట్రప్రభుత్వం మూడు సంవత్సరాల విరామం తర్వాత తిరిగి ప్రజాపథం కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రజాప్రతినిధులు, అధికారుల నిర్లక్ష్య వైఖరి కారణంగా ఈ కార్యక్రమం అపహాస్యం పాలౌతుంది. ఈనెల 16వ తేది నుంచి జిల్లాలో ప్రారంభమైన కార్యక్రమం ఆశించిన ఫలితాలు సాధించలేక పోతుంది. 16నుంచి మే 5వరకు ప్రజాపథం నిర్వహించే విధంగా షెడ్యూల్ ఖరారు చేసింది అధికార యంత్రాంగం. స్థానిక ఎమ్మెల్యేల సూచనలతో కార్యక్రమాన్ని రూపొందించుకోవాలని ఎమ్పీడిఓలను కలెక్టర్ ఆదేశించారు.

దీంతో ఎమ్పీడిఓలు, ఎమ్మెల్యేల ఇళ్లచుట్టూ తేదీల ఖరారు కోసం తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒక్కో మండలంలో 25 నుంచి 30 గ్రామ పంచాయితీలున్నాయి. ప్రతి గ్రామపంచాయితీ కార్యాలయం వద్ద ప్రజాపథంను తప్పక నిర్వహించాలి. ఇప్పటికి కొందరు ఎమ్మెల్యేల పర్యటన ఖరారు కాగా, మరి కొందరు ఎమ్మెల్యేలు ఐదు రోజుల్లో కార్యక్రమం పూర్తి చేసే విధంగా ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. ఎమ్మెల్యేలు హాజరవుతారని ప్రకటిస్తేనే అంతంత మాత్రంగానే ప్రజలు హాజరవుతుంటారు.

కేవలం మండలస్థాయి అధికారులొస్తే పెద్దగా జనం రావడం లేదు. అసలే వేసవికాలం కావడంతో గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యతోపాటు విద్యుత్ కోత సమస్య అధికంగా వుంటుంది. ప్రధానంగా పై రెండు సమస్యలపై అధికారులను ప్రజలు నిలదీసి ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. ప్రజలకు మద్దతుగా ప్రతిపక్షపార్టీ నేతలు నిలబడుతున్నారు. ప్రజల నుంచి తీవ్ర నిరసనలు వ్యక్తం కావడంతో అధికారులు సరైన సమాధానం చెప్పలేకపోతున్నారు.

గతంలో నిర్వహించిన ప్రజాపథం, ఇటీవల జరిగిన రచ్చబండ కార్యక్రమాల్లో వివిధ సమస్యలపై సమర్పించిన వినతి పత్రాలపై ఎటువంటి చర్యలు తీసుకున్నారో వెల్లడించాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజాపథం, రచ్చబండ కార్యక్రమాలకు తప్ప ఇతర సమయాల్లో గ్రామాలవైపు కన్నెత్తి చూడని అధికారులు ఇప్పుడు గ్రామాలకు వెళ్లాలంటేనే ఆలోచించాల్సి వస్తుంది. ప్రజల నుంచి మరిన్ని నిరసనలు ఎదురుకాక ముందే కార్యక్రమాన్ని ముగించి మరొక గ్రామ పంచాయితీకి వెళ్లిపోతున్నారు. రోజుకు నాలుగు నుంచి ఐదు గ్రామ పంచాయితీలలో పర్యటనలు చేస్తున్నారు.

స్వయం సహాయక సంఘాల సభ్యులకు పావలా వడ్డీ రుణాల పంపిణీ చేయాలని నిర్ణయించినప్పటికి ఇప్పటివరకు నిర్వహించిన గ్రామపంచాయితీల్లో ఎక్కడా పంపిణీ జరగలేదు. గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు తాగునీటి సరఫరాపై స్పష్టమైన హామీ ఇవ్వలేకపోతున్నారు.

ఈ కార్యక్రమంలో అధికారపార్టీకి చెందిన ద్వితీయశ్రేణి నాయకులు కీలకపాత్ర పోషిస్తూ ప్రజలు అధికారులను నిలదీయకుండా ప్రయత్నిస్తున్నారు. గతవారంలో తోటపల్లి గూడూరు మండలంలో రెండు, మూడు గ్రామపంచాయితీలలో జరిగిన ప్రజాపథంకు స్థానిక ఎమ్మెల్యే గైర్హాజరు కాగా అధికారులు నిర్వహించాల్సొచ్చింది. ఏదిఏమైనా ప్రజాపథం కార్యక్రమం పట్ల ప్రజలు ఆసక్తి చూపకపోవడం విశేషం.

ఎన్నికల ఏర్పాట్లు

ఉప ఎన్నికల ఏర్పాట్లలో అధికారులు నిమగ్నం!



ఎన్నికలపై సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీధర్‌రెడ్డి.

నెల్లూరు పార్లమెంటు, ఉదయగిరి అసెంబ్లి నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదలవడంతో ఎన్నికలను సజావుగా జరిపేందుకు అవసరమైన ఏర్పాట్లలో జిల్లా అధికార యంత్రాంగం నిమగ్నమై ఉంది.

జిల్లాలో త్వరలో జరుగనున్న ఉప ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం ముమ్మర ఏర్పాట్లు చేస్తుంది. నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గంతోపాటు ఉదయగిరి అసెంబ్లీ నియోజకవర్గానికి ఉప ఎన్నికలు జరుగనున్నాయి. ఇటీవల రాష్ట్ర ఎన్నికల కమిషనర్ భన్వర్‌లాల్ జిల్లా పర్యటనకొచ్చిన సందర్భంగా ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయకముందే అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని సూచించిన సంగతి తెలిసిందే.

దీంతో జిల్లా కలెక్టర్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఏర్పాట్లు చేసే పనిలో క్రిందిస్థాయి అధికారులతో కసకత్తు ప్రారంభించారు. నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో నెల్లూరు సిటి, నెల్లూరు రూరల్, కోవూరు, కావలి, ఆత్మకూరు, ఉదయగిరితోపాటు ప్రకాశం జిల్లాలోని కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గం వుంది. ఎన్నికల కమిషన్ ఏ క్షణంలోనైనా ఉప ఎన్నికలు జరిపేందుకు నోటిఫికేషన్ జారీ చేసే అవకాశం వున్నందున ఓటరు జాబితా సిద్ధం చేసే పనిలో అధికారులు నిమగ్నమైపోయారు. మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్లలో ఓటరు జాబితాల సవరణలు చేపట్టారు.

పోలింగ్ కేంద్రం స్థాయి అధికారులు, జోనల్ అధికారులు, రూట్ ఆఫీసర్లు ఎన్నికల సిబ్బంది నియామకం జాబితా రూపొందిస్తున్నారు. ఎక్కడా లోటుపాట్లు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని ఎన్నికల సంఘం అధికారులు ఆదేశించడంతో జిల్లా యంత్రాంగం ముందస్తు చర్యలు చేపట్టింది. ఇప్పటికే జిల్లా పరిపాలనా యంత్రాంగం ప్రజాపథం కార్యక్రమం నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమం ఈనెల 16నుంచి మే 5వరకు కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో ఉప ఎన్నికల నోటిఫికేషన్ వెలువడితే ప్రజాపథం కార్యక్రమం తాత్కాలికంగా రద్దు చేసే అవకాశం వుంది. దీంతో సాధ్యమైనంత వరకు తొందరగా ప్రజాపథం కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఎమ్మెల్యేలు భావిస్తున్నారు.

13,16,141 మంది ఓటర్లు!

నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో అధికారిక లెక్కల ప్రకారం 13,16,141 మంది ఓటర్లు సమోదై వున్నారు. ఈ లెక్కలు మార్చి 31వరకు రూపొందించబడినవి. నోటిఫికేషన్ వెలువడే లోపల మరికొంతమంది ఓటర్లుగా చేరే అవకాశం వుంది. కందుకూరు నియోజకవర్గ పరిధిలోని 211 పోలింగ్ కేంద్రాలలో 1,80,208 మంది ఓటర్లున్నారు. వీరిలో పురుషులు 89,125, మహిళలు 91,083. కావలి నియోజకవర్గ పరిధిలోని 243 పోలింగ్ కేంద్రాలలో 1,94,589 ఓటర్లున్నారు. వీరిలో 94,780 మంది పురుషులు, 99,809 మంది మహిళలు వున్నారు. ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలోని 238 పోలింగ్ కేంద్రాలలో మొత్తం 1,82,027 ఓటర్లు నమోదై ఉన్నారు. వీరిలో 90,208 మంది పురుషులు, 91,819 మంది మహిళలున్నారు. కోవూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని 255 పోలింగ్ కేంద్రాల్లో 2,09,739 మంది ఓటర్లున్నారు. వీరిలో 1,01,355 పురుషులు, 1,08,384 మంది మహిళలు. నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని 205 పోలింగ్ కేంద్రాలలో 1,67,514 మంది ఓటర్లున్నారు. వీరిలో 82,917 మంది పురుషులు, 84,597 మంది మహిళలున్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 222 పోలింగ్ కేంద్రాలలో 1,88,194 మంది పురుషులు, 95,211 మంది మహిళలు వున్నారు. ఉదయగిరి నియోజకవర్గ పరిధిలోని 257 పోలింగ్ కేంద్రాలలో 1,93,870 మంది ఓటర్లు నమోదై వున్నారు. వీరిలో 96,390 మంది పురుషులు, 94,480 మంది మహిళా ఓటర్లు వున్నారు.

డిస్కో వీక్!



✍ అల్లూరు రహీం

హ్యాపీడేస్ చిత్రంలో ప్రొద్దుటూరు ఎమ్మెల్యే కొడుకునంటూ మంచి పాత్రలో నటించిన నిఖిల్ హీరోగా స్టైల్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై అభినవ్‌రెడ్డి నిర్మించిన చిత్రం డిస్కో. కామెడీ బేస్‌గా లోబడ్జెట్‌తో రూపొందిన ఈ చిత్రంలో అల్లరి నరేష్ స్థాయి నటుడు హీరోగా నటించి ఉంటే ఫలితం ఇంకోలా ఉండేది. డిస్కో సినిమాకథ స్థాయికి తగిన హీరో నిఖిల్ కాకపోవడం వల్ల ఈ సినిమా పెద్దగా ప్రేక్షకులకు పట్టడం లేదు. అయితే బిజినెస్‌మేన్ చిత్రంలో హీరో మహేష్‌బాబును కాస్త కిందల్ చేస్తూ ఎం.ఎస్.నారాయణతో చేయించిన ఎపిసోడ్ బాగా పేలింది. బ్యాంకాక్‌లో అలీ పాత్ర చేసే కామెడీ, బ్యాంకు రుణాలు తీసుకొని ఎగ్గొట్టే పాత్రల్లో రఘుబాబు, ఆయన భార్యగా నటించిన నటి కడుపారా ప్రేక్షకులను నవ్విస్తారు. నూతన దర్శకుడు హరి కె.చందూరి ప్రథమార్థమంతా పాత సినిమాల పేరడీలతోనే నడిపే యత్నం చేశాడు. హీరోయిన్ కూడా ప్రథమార్థంలో కనపడదు. హీరోయిన్ సారాశర్మ నిఖిల్‌కు సరైన జోడి కాకపోవడం వల్ల దర్శకుడు ఆమె కథను ద్వితీయార్థంలో వచ్చేలా స్క్రీన్‌ప్లే వ్రాసుకొన్నట్లుంది. బ్యాంకాక్ అందాలను కెమెరామెన్ మల్హర్‌భట్ చూడచక్కగా చిత్రీకరించాడు. 'మంత్ర' ఆనంద్ సంగీతం కూర్చిన డిస్కో ఓం శాంతి, ఆనందం, లటుకు లటుకు, ప్రేమా ఎందుకే ఇలా చరణాలతో సాగే పాటలు బాగున్నాయి. డిస్కోకు కథ, మాటలు సతీష్ సమకూర్చారు. మాటల్లో బూతుస్థాయి మరీ పెరగడం వల్ల సినిమా చివర వరకు డైలాగులకు కత్తెర పడుతూనే ఉండింది. బి, సి సెంటర్లలోని ప్రేక్షకులను అలరించను సతీష్ ఈ సాహసానికి ఒడిగట్టినట్లుంది.

చిత్ర సమీక్ష

చిత్రకథలోనికి వెళ్తే డిస్కో(నిఖిల్) అనాథ. అయినా అతని మిత్రులు ఖయ్యూం, వంశీకృష్ణ, పైడితల్లి కుటుంబాలు దగ్గరకు తీయడం వల్ల వారిలో ఒకడైపోతాడు. మిత్రులతోపాటు వారి కుటుంబీకులను డిస్కో అనవసరపు విషయాల్లో జోక్యం చేసుకొని ఇబ్బందుల పాలు చేస్తుంటాడు. ఈ దశలో పనిలేని ఈ నలుగురు మిత్రులకు సూర్యాభాయ్(ఎం.ఎస్.నారాయణ) హైదరాబాద్ నగరంలో సులభ్ కాంప్లెక్స్‌ల నిర్వహణ బాధ్యతలు ఇస్తానంటాడు. నెలకు 25వేల రూపాయల జీతం ఆఫర్ చేస్తాడు. కానీ ఆ గబ్బు దగ్గర ఉండలేక ఐయుఐయు బ్యాంక్‌లో రికవరీ ఆఫీసర్లుగా చేరుతారు. లోన్ల రికవరీ సందర్భంగా వీరు చేసే విన్యాసాల వల్ల మళ్లీ సమస్యలలో పడతారు. భాస్కరభట్ల(జీవా) అనే రౌడీ దగ్గర రికవరీ పేరుతో 25 లక్షలు నొక్కేసి నలుగురు మిత్రులు బ్యాంకాక్ బయలు దేరుతారు. ఇక్కడ మాఫియా లీడర్ ఆకుభాయ్(ఆశిష్ విద్యార్థి) దగ్గర చేరుతారు. ఆకుభాయ్ కుమార్తె షైనీ(సారాశర్మ)ను ప్రేమించమని డిస్కో వెనుకబడతాడు. ఆమె తాను డాక్టర్ చదివే సమయంలో సహధ్యాయి యువరాజ్‌ను ఇష్టపడ్డానంటుంది. తండ్రి నుంచి తనను రక్షించి యువరాజ్ వద్దకు చేర్చమంటుంది. ఈ ప్రయాణంలో డిస్కో షైనీల మధ్య కాస్త కెమిస్ట్రీ జరుగుతుంది. యువరాజ్ అసలు స్వరూపం బట్టబయలు కావడంతో షైనీ తాను డిస్కోను పెళ్లాడుతానని తండ్రికి చెబుతుంది. చాలా రోజులు తన డెన్‌లో ఉండిన డిస్కోను అల్లుడిని చేసుకోను ఆకుభాయ్ ఒప్పుకొంటాడు. డిస్కో సహాయంతో అతని ముగ్గురు మిత్రులు వివిధ వృత్తులలో స్థిరపడడంతో సినిమా ముగుస్తుంది.

తన స్థాయికి మించిన క్యారక్టర్ అయినా నిఖిల్ కష్టపడి నటించాడు. హీరోయిన్ సారాశర్మ ముఖాన కళాకాంతి లేదు. ఎం.ఎస్.నారాయణ, అలీ, జీవా, రఘుబాబులకు ఈ చిత్రంలో పోషించిన కామెడీ తరహా పాత్రలు కొట్టిన పిండి కాబట్టి ప్రేక్షకులను అలరించారు.

టైం బాగోలేదు



వాంటెడ్, మిరపకాయ్, నిప్పు సినిమాలలో ప్రేక్షకులను ఆకట్టుకొనే ప్రయత్నం చేసింది హీరోయిన్ దీక్షాసేథ్. తమిళంలో విక్రమ్ సరసన ఓ చిత్రంలో నటించింది. అవకాశాల మాటెలా వున్నా ఈ అమ్మడికి విజయాలు దొరకడం లేదు. ఈ విషయమై ఈమె మాట్లాడుతూ ఓ సినిమా విజయం సాధించాలంటే చాలా విషయాలు కలసి రావాలి. మంచి కథలు కూడా పల్టీకొట్టిన సందర్భాలున్నాయి. ఎన్ని జాగ్రత్తలు తీసుకొన్నా... ఒక్కోసారి విజయం అందదు. అయినా నా ఖాతాలో మిరపకాయ్ హిట్ సినిమా నేగా? ప్రభాస్ సరసన నటిస్తున్న రెబల్ సినిమా విజయాల లోటును తీరుస్తుందనే నమ్మకంతో ఉన్నానంటుంది.

మళ్లీ అమల



హీరో నాగార్జునను పెళ్లి చేసుకొన్నాక సినిమాలకు స్వస్తి చెప్పింది హీరోయిన్ అమల. హైదరాబాద్‌లో బ్లూక్రాస్ సంస్థను స్థాపించి నోరులేని జీవాల శ్రేయస్సు కోసం కృషి చేస్తున్నారు. ఇప్పుడామె మళ్లీ మేకప్ వేసుకోబోతుంది. హ్యాపిడేస్ ఫేం శేఖర్ కమ్ముల దర్శకత్వంలో రూపొందుతున్న 'లైఫ్ ఈజ్ బ్యూటిపుల్' చిత్రంలో అమల ఓ కీలక పాత్రలో నటించినట్లు సమాచారం. ఇప్పటికే చిత్రీకరణ పూర్తయ్యింది. ప్రస్తుతం నిర్మాణాంతర కార్యక్రమాలు జరుపుకొంటున్న ఈ చిత్రంలో శ్రియ కథానాయికగా నటించింది.

జేమ్స్‌బాండ్‌గా ఎన్టీఆర్



తెలుగు హీరోలు వెరైటీ కథల కోసం అన్వేషిస్తున్నారు. ఇద్దరు హీరోయిన్లు, ట్రాయాంగిల్ లవ్ స్టోరీల పని అయిపోయింది. రాయలసీమ ఫ్యాక్షన్ కథలు బోర్ కొట్టించేశాయి. ఇప్పుడు తాజాగా జేమ్స్‌బాండ్ సినిమాల వైపు దృష్టి మళ్లింది. దేశంలోని బ్లాక్ మనీ కుంభకోణాలు కథా వస్తువుగా బాండ్ సినిమాకు ప్లాన్ చేశాడు నటుడు, నిర్మాత కూడా అయిన బండ్ల గణేష్. ఈ చిత్రంలో నటించడానికి జూనియర్ ఎన్టీఆర్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చాడు. విదేశాల్లోని నల్ల ధనం బండారం బయట పెట్టేందుకు ఇక్కడ నుంచి స్విట్జర్లాండ్‌కు వెళ్లడం వంటి సీన్లు వుంటాయని ఫిల్మ్‌నగర్ కథనం.

మహేష్‌బాబుకు ఆఫర్



ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ ఇటీవల హీరో మహేష్‌బాబుతో సంప్రదింపులు జరిపారట. తన బ్యానర్‌లో మూడు భారీ బడ్జెట్ సినిమాలు నిర్మిస్తానని ఇందుకుగాను ఒక్కో సినిమాకు 15 కోట్ల రూపాయలు పారితోషికంగా ఇస్తానని మహేష్‌బాబుతో చెప్పారట. గ్రీన్‌సిగ్నల్ ఇస్తే అగ్రిమెంట్ చేసుకుంటామని అడిగారట. కానీ మహేష్ వైపు నుంచి ఇంకా గ్రీన్‌సిగ్నల్ పడలేదని సమాచారం. సక్సెస్‌లో ఉన్న హీరోని క్యాష్ చేసుకోవడంలో అల్లు అరవింద్ దిట్టని పేరు. ఆయన ఈ విషయంలో విజయం సాధిస్తారా? లేదనేది కొన్ని రోజులు వేచి చూస్తే తేలిపోతుంది.

హాట్ హాట్‌గా నటిస్తా!



తన హాట్ వీడియోని తనే సోషల్ నెట్ వర్కింగ్ సైట్ ట్విట్టర్‌లో పెట్టి అందరినీ ఆశ్చర్యపోయేలా చేసింది హీరోయిన్ స్నేహా ఉల్లాల్. ఇప్పటివరకు తను చేసిన చిత్రాలు తనకు గుడ్‌గర్ల్ ఇమేజ్‌నే తెచ్చిపెట్టాయని, అలా కాకుండా తనలో హాట్‌గర్ల్ వుందని నిరూపించుకోవాలనుకుందట స్నేహా. అందుకోసం హాట్‌లుక్స్‌తో వీడియోని తీయించుకొని తన ట్విట్టర్‌లో పెట్టింది. దీంతో పలు నిర్మాతల దృష్టి ఈ హీరోయిన్‌పై పడింది. తనకు హాట్ ఇమేజ్ తెచ్చి పెట్టే పాత్ర ఏ దర్శకుడు ఇచ్చినా, ఆ పాత్రకు పూర్తి న్యాయం చేస్తానని స్నేహా ఉల్లాల్ చెబుతుంది.

● కేంద్రీయ విద్యాలయంలో

కనీస వసతులు కరవు!

మరుగుదొడ్లు లేక ఇబ్బంది పడుతున్న బాలికలు



ఆర్ఎస్ఆర్ హైస్కూల్‌లో అరకొర వసతుల నడుమ నడుస్తున్న సెంట్రల్ స్కూల్.

గత సంవత్సరం నుంచి నెల్లూరు నగరంలో ఏర్పాటుచేసిన సెంట్రల్ స్కూల్లో కనీస వసతులు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచే ఈ స్కూల్‌కు పక్కా భవనం నిర్మించేందుకు కొత్తూరు సమీపంలో స్థలసేకరణ కూడా జరిపారు. తర్వాత భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసే సమయంలో స్థలం విషయంలో వివాదం చోటుచేసుకొంది. జిల్లా అధికారులు నిబంధనల ప్రకారం స్థల సేకరణ జరపలేదన్నది ఆరోపణగా ఉంది. దీంతో స్కూల్ భవన నిర్మాణం ఆగిపోయింది. తాత్కాలికంగా నగరంలోని స్టోన్‌హౌస్‌పేటలో ఉన్న ఆర్ఎస్ఆర్ హైస్కూల్లో సెంట్రల్ స్కూల్ నిర్వహిస్తున్నారు. ఈ హైస్కూల్లో రెండు పాఠశాలలు నిర్వహించాల్సి రావడం వలన వసతుల ఏర్పాటులో ఉపాధ్యాయుల మధ్య విబేధాలు తలెత్తుతున్నాయి. ప్రధానంగా బాలికలకు మరుగుదొడ్లులేక ఇక్కట్లు పడాల్సి వస్తుంది. రాబోవు విద్యా సంవత్సరంకు సంబంధించి కూడా ఇటీవల ఖాళీ సీట్లను భర్తీ చేయడం జరిగింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి సెంట్రల్ స్కూల్‌ను ప్రత్యేక భవనంలోకి మార్చాలని తల్లితండ్రులు కోరుతున్నారు.

● స్కూల్ పిల్లల

యూనిఫారాలు తయారయ్యేనా?

ఇప్పటికి ఇంకా రాని వస్త్రం

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే బాలబాలికలకు వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే నాటికి యూనిఫారం పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. వస్త్రం కొనుగోలు, యూనిఫారం తయారీ బాధ్యతలను రాజీవ్ విద్యామిషన్‌కు అప్పగించింది. అయితే యూనిఫారం తయారీకి సంబంధించిన వస్త్రం ఇంతవరకు జిల్లాకు చేరలేదు. ఈ నెల 24 నుంచి అన్ని పాఠశాలలకు వేసవి సెలవులు ప్రకటించింది ప్రభుత్వం. 23వ తేది బాలబాలికలకు యూనిఫారం కుట్టేందుకు కొలతలు తీసుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్థానికంగా ఉండే టైలర్లను పిలిపించి విద్యార్థుల నుంచి కొలతలు తీయించారు. యూనిఫాం కుట్టేందుకు ఇంకా ధర నిర్ణయం జరగకపోయినా అందుబాటులో ఉన్న టైలర్లను పిలిపించి హడావుడిగా కొలతలు మాత్రం తీసుకున్నారు. మరికొన్ని పాఠశాలల్లో కొలతలు తీసుకోలేదు. వస్త్రం రాకముందే కొలతలు ఏమిటని కొందరు ఉపాధ్యాయులు వ్యాఖ్యానిస్తున్నారు. ఇప్పుడు తీసుకున్న కొలతలు వస్త్రం వచ్చే లోపల తారుమారై ఒకరి కొలతలతో మరొకరికి యూనిఫారం కుట్టే అవకాశం లేకపోలేదని అంటున్నారు. గత సంవత్సరం ఇదేవిధంగా జరిగి పొట్టి దుస్తులను అందించి అధికారులు చేతులు దులుపుకొన్నారు.

● వైద్య ఆరోగ్య శాఖలో

నిధులు స్వాహా

చర్యలు లేకపోవడంతో స్వాహా రాయుళ్ల విజృంభణ

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ నిత్యం ఏదో ఒక వివాదంలో చిక్కుకొంటుంది. ఉద్యోగుల పదోన్నతుల దగ్గర నుంచి నిధుల మంజూరు, వినియోగం వరకు తరచూ ఆరోపణలు వస్తున్నాయి. ఎన్ని ఆరోపణలు, విమర్శలు వచ్చినా తమకేం కాదన్న ధీమాతో అధికారులు, సిబ్బంది వ్యవహరిస్తున్నారు. ఈ నెలలో జరిగిన ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ పరిధిలోని అన్ని క్లస్టర్ కేంద్రాల్లో ర్యాలీ, సభలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు ఒక్కో క్లస్టర్‌కు ఐదువేల రూపాయలు కేటాయించారు. అయితే నిధులు మంజూరు చేయడంలో సంబంధిత అధికారి చేతివాటం ప్రదర్శించారన్న ఆరోపణలు ఉన్నాయి. జిల్లాలోని 17 క్లస్టర్ వైద్య ఆరోగ్య కేంద్రాలకు జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ పథకం కింద నిధులు విడుదలైనా కమిషన్ ఇచ్చిన క్లస్టర్లకే ఐదు వేల రూపాయల నిధులు మంజూరు చేశారు. ఈ విభాగాన్ని పర్యవేక్షించే అధికారికి క్లస్టర్ల వైద్యులు కమిషన్ ఇవ్వడంతో నిధులు మంజూరు చేశారన్న ప్రచారం జరుగుతోంది. మిగిలిన 11 క్లస్టర్లకు విడుదల చేయాల్సిన నిధులను స్వాహా చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రజల ఆరోగ్యం కోసం కృషి చేయాల్సిన అధికారులే కమిషన్లు తీసుకోవడం ఇప్పుడేమీ కొత్త కాదని ఆ శాఖ ఉద్యోగులే బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు.

ఆరోగ్యశ్రీ కార్డులు చెల్లడంలేదు!

పేద ప్రజలకు కార్పొరేట్ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యసేవలు, అవసరమైన శస్త్రచికిత్సలు చేయించాలన్న ప్రభుత్వ సంకల్పం నెరవేరకుండా పోతోంది. ఆరోగ్యశ్రీ పథకం కిందకు వచ్చే కొన్ని శస్త్ర చికిత్సలను కార్పొరేట్ ఆసుపత్రుల్లో నిలిపివేయాలని అనధికారికంగా ఆదేశాలు జారీ అయ్యాయి. ఏప్రెల్ 14 నుంచి ఆరోగ్యశ్రీ కార్డులు చెల్లుబాటు కావని కార్పొరేట్ ఆసుపత్రుల ప్రతినిధులు చెబుతున్నారు. ఆరోగ్యశ్రీ కో ఆర్డినేటర్‌గా ఉన్న మాజీ డిఎం అండ్ హెచ్ఓ జి.సి. నారాయణ ఆ బాధ్యతల నుంచి ఇటీవల తప్పుకున్నారు. ప్రస్తుతం వేరే వ్యక్తిని కోఆర్డినేటర్‌గా ఆరోగ్యశ్రీ ట్రస్టు నియమించింది. కేవలం ప్రమాదాల కారణంగా కాళ్లు విరిగిన వారికే అత్యవసరంగా శస్త్రచికిత్సలు చేస్తున్నారు. మిగిలిన వ్యాధులకు శస్త్రచికిత్సలు చేయాల్సి వస్తే జిల్లా ప్రభుత్వాసుపత్రికి పంపాలన్న ఆదేశాలున్నాయంటున్నారు. అధికార పూర్వకంగా ఆరోగ్యశ్రీ చెల్లుబాటుకాదని ప్రకటిస్తే ప్రజలు, ప్రతిపక్ష పార్టీల నుంచి వ్యతిరేకత వ్యక్తమౌతుందన్న భావంతో ప్రభుత్వం అనధికారికంగా ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తుంది. ఇక నుంచి ఆరోగ్యశ్రీ కార్డు తీసుకుని కార్పొరేట్ ఆసుపత్రులను వెళితే వెనక్కు తిరిగి రావాల్సి వస్తుంది.

చికిత్సలన్నీ ఆపేస్తున్నారు

● హ్యాపీ డెంటల్ హాస్పిటల్‌లో

రూట్‌కెనాల్ చికిత్స!

15 నిమిషాల్లో చేస్తారట!



డాక్టర్ శ్రీధర్‌రెడ్డి.

పన్ను పుచ్చినప్పుడు ఆ బాధ వర్ణనాతీతం. అయితే పుచ్చిన పన్నును తొలగించడమే నొప్పికి పరిష్కారం అనే రోజులు పోయాయి. ఆ పన్నును తొలగించకుండా రూట్‌కెనాల్ ట్రీట్‌మెంట్ ద్వారా కాపాడుకోవచ్చు. కానీ రూట్‌కెనాల్ చికిత్స కొన్ని గంటల తరబడి, రెండు మూడు సిట్టింగ్‌ల ద్వారా చేయడం జరుగుతుంది. పేషెంట్లు ఈ చికిత్స పూర్తయ్యే వరకు టైంకేటాయించడమే కాకుండా ఆ నొప్పిని కూడా భరిస్తూ ఉండాల్సి వస్తుంది. కానీ ఇప్పుడు కేవలం పది నుంచి పదిహేను నిమిషాల వ్యవధిలో రూట్‌కెనాల్ చికిత్స చేయవచ్చంటున్నారు హ్యాపీ డెంటల్ హాస్పిటల్ అధినేత డాక్టర్ శ్రీధర్‌రెడ్డి. దీనికోసం అత్యంత ఆధునిక సాధనం వేవ్ ఒన్ ఫైల్స్ ఆంధ్రప్రదేశ్‌లోనే మొట్టమొదటి సారిగా నెల్లూరులోని తమ హ్యాపీ డెంటల్ హాస్పిటల్‌లో ప్రవేశపెట్టినట్లు డాక్టర్ శ్రీధర్‌రెడ్డి తెలిపారు. మొదట స్కానింగ్ ద్వారా పన్ను ఎంత వరకు చెడిందో తెలుసుకొని మత్తు మందు ద్వారా నొప్పిని తగ్గించి 'వేవ్ ఒన్ ఫైల్స్' పరికరం ఉపయోగించి పంటి వేరు చివర చెడిపోయిన భాగాన్ని తీసివేసి, కెనాల్స్‌ను సిమెంట్‌తో నింపి క్యాప్ వేస్తారు. దీనివల్ల పన్ను చిరకాలం ఉంటుంది. ఈ ప్రక్రియ మొత్తం 15 నిమిషాల్లో పూర్తిచేయవచ్చని ఈ అవకాశాన్ని నెల్లూరీయులను వినియోగించుకోమంటున్నారు శ్రీధర్‌రెడ్డి.



నెల్లూరు ఆచారివీధిలోని జైన్‌గోల్డ్ షోరూం నిర్వాహకులు తమ వద్ద బంగారం కొనుగోలు చేసే వారి పేర్లతో నిర్వహించే లక్కీడ్రాలో రెండవ వారం విజేతలను ఎంపిక చేస్తున్న డాక్టర్ యం.రఘురామయ్య, డాక్టర్ దేవసేన. ప్రక్కన షోరూం నిర్వాహకుడు రాజేష్‌జైన్.

హరనాధపురంలో ఇళ్ల ధ్వంసం దారుణం

ఎలాంటి ముందస్తు హెచ్చరికలు జారీ చేయకుండా రోడ్డు విస్తరణ పేరుతో ఇళ్లు కూలగొట్టడం దారుణమని శాసన మండలి సభ్యుడు విఠపు బాలసుబ్రహ్మణ్యం విమర్శించారు. గూడు కోల్పోయిన కుటుంబాలకు న్యాయం చేయాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నాకు వచ్చిన ఆయన తన సంఘీభావం ప్రకటించారు. రోడ్డు వెడల్పుచేసే సమయంలో ఇళ్లు తొలగించే ముందు ఆయా కుటుంబాలకు ముందుగా తెలియజేసి కొంత గడువు ఇవ్వాలని, ప్రత్యామ్నాయం చూపించకుండా రాత్రికి రాత్రి పేదలపై ప్రతాపం చూపడం దారుణమైన చర్య అన్నారు. అధికారుల తీరు వల్ల కూలీ నాలీ చేసుకొని జీవించే పేదలు పిల్లాపాపలతో రోడ్డుపాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. వీరికి తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమయంలో చంటి బిడ్డలతో కలసి ధర్నాలో ఉన్న మహిళలు రూరల్ ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డిని నోరార తిట్టారు. గతంలో ఎన్నికల సమయంలో తమ వద్దకొచ్చి ఎవరైనా వీటిని తొలగించే ప్రయత్నం చేస్తే బుల్‌డోజర్‌కు అడ్డంగా పడుకొంటానని చెప్పి ఇప్పుడు తమకు ద్రోహం చేశాడని, తమను వీధులపాలు చేశాడని ఆగ్రహించారు.



హరనాధపురంలో ఇరిగేషన్ కాలువను ఆనుకొని ఉన్న ఇళ్లను ధ్వంసం చేసిన దృశ్యం.

నెల్లూరు రాజకీయం మారింది

మొదటి పేజీ కొరవ

వరపు సుబ్బరామరెడ్డి సిద్ధపడ్డాడన్న వార్తతో ఒక్క సారిగా పరిస్థితి మారిపోయింది. సుబ్బరామరెడ్డి సినీ హీరోలకు తీసిపోని గ్లామర్ వున్న రాజకీయవాది. పైగా అజాత శత్రువు. ఒక్క కాంగ్రెస్‌లోనే కాదు, అన్ని పార్టీలలోనూ ఆయనకు అభిమానులున్నారు. అనుచరులున్నారు. ఆయన ఎదురుపడితే, ఒక్కసారి ఫోన్లో మాట్లాడితే మొగమాటపడే వారున్నారు. జిల్లా కాంగ్రెస్‌లో అన్ని వర్గాలూ ఆయనకు అనుకూలమే. వ్యతిరేకించే వారు లేరు. ఆనం సోదరులు కూడా సుబ్బరామరెడ్డి అభ్యర్థిత్వంతో తమ భుజాల మీద నుంచి పెద్ద బాధ్యత తొలగిపోయినట్లు సంతోషిస్తున్నారు. ఆయన కాక మరెవరు వచ్చి వుండినా మొత్తం బరువు తామే మోయాల్సి వచ్చేది. ఇప్పుడా సమస్య తీరింది. ఆర్థిక వనరులకు లోటు లేకపోవడం పెద్ద ఉపశమనం. మరొకప్రక్క సుబ్బరామరెడ్డి ఎన్నికలలో పోటీ చేస్తే హిందీ, తెలుగు, తమిళ సినీ రంగాలకు చెందిన పలువురు గ్లామర్ హీరోలు, ఛరిస్మా వున్న హీరోయిన్లు వరసబెట్టి నెల్లూరు వస్తారు. ఓటర్ల మీద సమ్మోహనాస్త్రాలు విసురుతారు. ఆ హడావుడి, ఆ సంచలనం, ఆ సందడి తట్టుకోవడం జగన్ అభ్యర్థి మేకపాటి రాజమోహన్ రెడ్డికి అలవికాని పని.

అందువల్లనే సుబ్బరామరెడ్డి అభ్యర్థి అని తెలియగానే మేకపాటి సోదరులలో ఒక్కసారిగా నిరుత్సాహం ఆవరించింది. రాజమోహన్‌రెడ్డి గారు ఈ తడబాటును బహిరంగంగానే వ్యక్తం చేస్తున్నారు. "నా మీదకు అంబానీ వంటి వారిని రంగంలోకి దించుతున్నారు. కాంగ్రెస్ పార్టీ పూర్తిగా దిగజారి పోయింది, అంతా డబ్బుతోనే జరుపుకోవాలని చూస్తున్నది" అని వ్యాఖ్యానించారాయన తన సన్నిహితులతో. ఆయన మాటల తీరు చూస్తే, రాజమోహన్‌రెడ్డి చాలా పేద వాడేమో అన్పిస్తుంది. నిజానికి సంపద విషయంలో సుబ్బరామరెడ్డితో ఏ రకంగాను తీసిపోని భాగ్యవంతుడు మేకపాటి రాజమోహన్‌రెడ్డి. ఆయన కంపెనీ ప్రస్తుతం 10 చోట్ల స్వంత రహదారులు నిర్మిస్తున్నది. పాడి ఆవుల వంటి వ్యాపారం అది. రోజూ వచ్చి పడే డబ్బు లెక్క పెట్టుకోవడానికి మనుషులు చాలరు, యంత్రాలు కావాలి. అంత శ్రీమంతుడు కూడా దిగులు పడుతున్నాడంటే, సుబ్బరామరెడ్డి ప్రభావం ఎంత తీవ్రంగా వుందో అర్థం చేసుకోవచ్చు.

మరొకప్రక్క తెలుగుదేశం కూడా బలమైన అభ్యర్థిని రంగంలో దించింది. మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాలరెడ్డి మొదట కొంత తటపటాయించినా చివరికొచ్చేసరికి దృఢ సంకల్పంతో ముందుకు వచ్చాడు. ఆయనకు ఉదయగిరి, కావలి నియోజకవర్గాలలో స్వంత బలగం, బలం వున్నాయి. తతిమా ఇద్దరితో పోటీ పడలేకపోయినా, బలహీన మనే అభిప్రాయం కలగని రీతిలో ఆర్థిక వనరులు సమకూర్చుకోగలడు.

ఈ పరిణామంతో నెల్లూరు పార్లమెంటు స్థానంలో నిజమైన ముక్కోణపు పోటీ జరిగే పరిస్థితి ఏర్పడింది. జగన్ పార్టీకి ఎదురు వుండదనుకొనే పరిస్థితి పోయి, పోటీ గట్టిగా వుంటుందనే అభిప్రాయం సాధారణ ప్రజలలో కూడా కల్గుతున్నది.

ఈ లోక్‌సభ నియోజకవర్గంలో మొత్తం ఏడు శాసనసభ స్థానాలున్నాయి. వాటిలో తెలుగుదేశానికి ఒక్క కావలిలో మాత్రమే ఎమ్మెల్యే వున్నాడు. జగన్ పార్టీ చేతిలో ఉదయగిరి, కోవూరు వున్నాయి. కాంగ్రెస్ తరపున నెల్లూరు రూరల్, నెల్లూరు నగరం, ఆత్మకూరు, కందుకూరు ఎమ్మెల్యేలున్నారు. వారిలో ఇద్దరు బలమైన మంత్రులు కావడం విశేషం. సుబ్బరామరెడ్డి పంటరెడ్డి విభాగానికి చెందినవాడు. ఎప్పుడో బెజవాడ రామచంద్రారెడ్డి, రేబాల లక్ష్మీనరసారెడ్డిల తర్వాత ఆ విభాగంలో లోక్‌సభకు ఎన్నికైనవారు లేరు. ఇంతకాలం తర్వాత తమ వాడికి అవకాశం వచ్చిందనే ఉత్సాహం పంట రెడ్లలో బాగా కన్పిస్తున్నది. దాని ప్రభావం కోవూరు, బుచ్చిరెడ్డిపాళెం, ఇందుకూరుపేట, అల్లూరు వంటి ప్రాంతాలలో బాగా కన్పిస్తున్నది. మేకపాటి, వంటేరులిద్దరూ పాకనాటి విభాగానికి చెందిన వారు. ఈ శాఖకు చెందిన రెడ్లు నెల్లూరు నగరం, కావలి, ఉదయగిరి, ఆత్మకూరులలో దండిగా వున్నారు. అయితే ఇద్దరూ ఒకే విభాగస్తులు కావడంతో ఆ ఓట్లలో కొంత చీలిక తప్పదు. ఇప్పటి వరకు రెడ్లలో అధిక శాతం జగన్‌తో జట్టు కడతారన్న భావన వుండేది. ఇప్పుడు ఆ కులంలో చెప్పుకోదగిన చీలిక వస్తున్నది. ఎన్నికల ఫలితాన్ని నిర్దేశించే అంశాలలో ఇదొకటి అనడం నిజం.

పార్టీ పరంగా చూస్తే, అన్నిటికంటే తెలుగుదేశం చాలా బలహీనంగా వుంది. నెల్లూరు నగరం, నెల్లూరు రూరల్, ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాలలో ఆ పార్టీ ఉనికి నామమాత్రంగా వుందనడం నిజం. నియోజకవర్గ స్థాయిలో సరైన నాయకత్వం లేక కార్యకర్తలు చెల్లా చెదరైపోయి వున్నారు. ఆ లోటును పూడ్చుకోవడం వంటేరుకు అంత సులభమైన విషయం కాదు. జగన్ పార్టీకి కూడా కొన్ని సమస్యలున్నాయి. నెల్లూరు నగరం, నెల్లూరు రూరల్, ఆత్మకూరు నియోజకవర్గాలలో అంతర్గత కుమ్ములాటలు జాస్తి. ఏ ఇద్దరు నేతల మధ్య సయోధ్య లేదు. వున్న నాయకులను నమ్మలేక స్వంతంగా కార్యకర్తల యంత్రాంగాన్ని నిర్మించుకోవడానికి ప్రయత్నిస్తున్నాడు రాజమోహన్‌రెడ్డి. నెల్లూరు నగరంలో ఇతర పార్టీలలో వున్న గట్టి పిల్లకాయలను గుర్తించి, తన ఇంటికి పిలిపించి, దగ్గరకు తీస్తున్నాడు. అయితే దీనివల్ల ఒక నష్టం కూడా వుంది. ఆయా ప్రాంతాలలో ఇప్పటివరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రతినిధులుగా వుండినవారు అలుకపాన్పు ఎక్కుతున్నారు. ఇంకొక నష్టం – కాంగ్రెస్‌లో వివేకా సహచరులుగా వుండి, అన్ని రకాల అరాచక పనులూ చేసి, గబ్బు పట్టిన వారిని కూడా చేర్చుకొంటున్నాడు రాజమోహన్‌రెడ్డి. వారి పాపాలు ఆయనకు శాపాలుగా మారే ప్రమాదం వుంది దీని వల్ల.

కాంగ్రెస్‌కు యంత్రాంగపరంగా ప్రధాన లోపం – ఉదయగిరిలో కన్పిస్తున్నది. అక్కడ ఆ పార్టీ ఉనికి దాదాపు లేనట్లే లెక్క. తెలుగుదేశం నుంచి వలస వచ్చిన కంభం విజయరామరెడ్డి, మాదాల జానకిరాం వంటివారు జనంలో ఎప్పుడో విలువ కోల్పోయారు. వున్నవారిలో గట్టి పిండాలన్నిటినీ తనతో వైఎస్ఆర్ కాంగ్రెస్‌కు తీసుకవెళ్లాడు మేకపాటి శేఖరరెడ్డి. తాలూ తరక మాత్రమే మిగిలి వుంది కాంగ్రెస్‌లో.

మొత్తం మీద రాజకీయ బలాబలాలు చూస్తే మూడు పార్టీలూ సమానంగానే కన్పిస్తుంటాయి. అభ్యర్థులపరంగా చూస్తే మాత్రం తిక్కవరపు సుబ్బరామరెడ్డి తతిమా ఇద్దరి కంటే అన్నిరకాలుగానూ ఒక మెట్టు పైన వున్నాడు. అభ్యర్థుల వ్యక్తిత్వం, పలుకుబడి, గ్లామర్, వనరుల లభ్యత వంటి అంశాలు ఓటర్ల నిర్ణయం మీద ప్రభావం చూపుతాయన్నది నిజం.

ఉదయగిరే కీలకం

నెల్లూరు పార్లమెంటుతో పాటు ఉదయగిరి శాసనసభ స్థానానికి కూడా ఎన్నిక జరగబోతున్నది. పార్లమెంటు సీట్లో విజయాపజయాలను నిర్ణయించే కీలక ప్రాధాన్యత వుంది ఈ స్థానానికి. అందుకు కారణం – జగన్ పార్టీతో ఢీ కొనడానికి తగిన శక్తి తతిమా రెండు పార్టీలకూ లేకపోవడం. కాంగ్రెస్ సంగతి పైనే చెప్పుకొన్నాము. అత్యంత బలహీన స్థితిలో వుంది. దానికి పునరుజ్జీవం కల్పించాలంటే శక్తివంతుడైన నాయకుడు అభ్యర్థిగా రావాలి. అటు వంటి బలశాలి కనుచూపుమేరలో కన్పించడం లేదు. జిల్లా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నాలుగు పేర్లు ముఖ్యమంత్రికి సమర్పించాడు. గుండెమడకల ఓబుల్‌రెడ్డి, సీతారామపురం గురవారెడ్డి, కంభం విజయరామిరెడ్డి, జలదంకికి చెందిన కొత్త కాంట్రాక్టర్ కృష్ణారెడ్డి పేర్లు ఇచ్చాడాయన. అయితే వీరిలో ఎవరు కూడా స్వంతంగా ఎన్నిక చేయగల్గిన వారు కాదు. ఒక్క మండలంలో కూడా స్వంత బలంతో నెగ్గుక రాగల్గిన వారు కాదు. కంభం విజయరామరెడ్డికి ఒకప్పుడు దుత్తలూరు మండలంలో అపారమైన పలుకుబడి వుండేది. కానీ 2009 ఎన్నికల తర్వాత ఆయన కుటుంబ సభ్యులు మేకపాటి సోదరుల వద్దకు వెళ్లి, శరణుచొచ్చి, ఇక మేము రాజకీయాలు చేయమని మాట ఇచ్చి, తమ మనుషులన్న వారందరినీ వారికి అప్పచెప్పారు. అప్పటి వారి ఆర్థిక, రాజకీయ పరిస్థితులు అందుకు కారణం కావచ్చు. కానీ దానివల్ల విజయరామరెడ్డి శక్తి గాలి తీసిన బుడగ వలె తయారైంది. దానితో ఈ నలుగురిలో ఎవరిని అభ్యర్థిగా పెట్టినా, ఏజంట్ల నియామకం నుంచి ఓటర్లకు ఇచ్చే నోటు వరకు సర్వం పార్టీయే చూసుకోవాలి. స్వంత కాళ్ల మీద నడవలేని వారికి చెక్క కాళ్లు ఎంతవరకు సహజత్వాన్ని ఇవ్వగలుగుతాయి?

అయితే తెలుగుదేశం మాత్రం మంచి బంగారు పిచ్చుకను వడేసి పట్టుకొన్నది. మహారాష్ట్ర కాంట్రాక్ట్ వ్యాపారంలో అపర కుబేరుడిగా ఎదిగిన బొల్లినేని రామారావును తమ అభ్యర్థిగా నిలిపారు వారు. కావలి నుంచి వచ్చి చేరిన కొండాపురం, జలదంకి, కలిగిరి మండలాలలో గణనీయంగా వున్న కమ్మ కుల ఓటర్లు ఆయన్ను తమ వాడిగా ఆదరిస్తున్నారు. ఈ నియోజకవర్గానికి పాత కాపులైన మాదాల జానకిరాం, కంభం విజయరామరెడ్డి పార్టీ వదలి వెళ్లిపోవడం ఒక రకంగా బొల్లినేని రామారావుకు కలిసి వస్తున్నది. వారి పాపాలు తనకు శాపంగా మారకుండా జాగ్రత్తపడే అవకాశం చిక్కింది. వారిద్దరి ప్రతికూలురు కూడా స్వేచ్ఛగా తెలుగుదేశం తరపున పని చేయడానికి ముందుకు వస్తున్నారు. దానితో ఆయన శేఖర్‌రెడ్డికి గట్టి పోటీ ఇస్తున్నాడు.

ఈ స్థానంలో ఇప్పటివరకు వైఎస్ఆర్ కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీల మధ్యనే పోటీ కేంద్రీకృతం కావడం వల్ల లోక్‌సభ స్థానంలో కాంగ్రెస్ పార్టీకి పెద్ద లోటు ఏర్పడే ప్రమాదం కన్పిస్తున్నది. దాన్ని పూడ్చుకోవాలంటే వారు కూడా దిట్టమైన అభ్యర్థిని తెచ్చుకోవాలి. ఆ కృషి ఇంతవరకు ఫలించినట్లు కన్పించడం లేదు.

ప్రసన్నపై ఒత్తిడి

తమ పార్టీకి వున్న అననుకూలతను తీర్చుకోవడానికి పివి.ప్రసన్నరెడ్డి మీద ఒత్తిడి తెస్తున్నారు కాంగ్రెస్‌వాదులు. ముఖ్యమంత్రి నుంచి ఢిల్లీ పెద్దల వరకు ఆయన అంగీకారం కోసం రకరకాల విద్యలు ప్రదర్శిస్తున్నారు. ప్రసన్నరెడ్డి పూర్వాశ్రమంలో మాగుంట సుబ్బరామరెడ్డి ఎన్నికల ప్రతినిధిగా ఉదయగిరిలో మంచి పేరు, పలుకుబడి సంపాదించుకొని వున్నాడు. ఆయనకు ప్రతి గ్రామం, అందులో ప్రతి ముఖ్యుడూ తెలుసు. అయితే అప్పటికి, ఇప్పటికి ప్రసన్నరెడ్డి స్థాయిలో చాలా మార్పు వుంది. ఆనాడాయన కేవలం మాగుంట ప్రతినిధి. కానీ ఇప్పుడు జివికె వ్యాపార సామ్రాజ్యానికి మహా మంత్రి. ఢిల్లీలో, ఉత్తరభారతంలో ప్రసన్నరెడ్డికి వున్న పలుకుబడి రాష్ట్రంలో మరే వ్యాపారవేత్తకు, రాజకీయవాదికి కూడా లేదనడం నిజం. సోనియాగాంధీ ఇంటికి నేరుగా వెళ్లగల్గిన చనువు వుంది ప్రసన్నకు. ఉత్తరభారత దేశంలోని ఆరేడు మంది ముఖ్యమంత్రులతో వ్యక్తిగత స్నేహితం వుంది. గులాంనబి, అహ్మద్‌పటేల్ వంటి కాంగ్రెస్ పెద్దలతో సాన్నిహిత్యం వుంది. అంత స్థాయికి ఎదిగిన వాడికి, ఎమ్మెల్యే పదవి పిపీలకంతో సమానం. కానీ కాంగ్రెస్ భవిష్యత్తు కోసం, సుబ్బరామరెడ్డి గెలుపు కోసం నువ్వు రాక తప్పదని ఒత్తిడి చేస్తున్నారు, అందరూ. ఆయన మాత్రం ఈ వార్త వ్రాసే సమయం వరకు ససేమిరా రాను పొమ్మంటున్నాడు. రేపు ఏమి జరుగుతుందో వేచి చూడాలి.

జనవాణి

2వ పేజీ కొరవ

ప్రజాపథం అంటూ రేషన్‌కార్డు, సొంత ఇల్లు లేని వారు ఇతర సమస్యలతో బాధపడే వారి విజ్ఞప్తులను ఇవ్వమంటున్నారు. ఈ కార్యక్రమానికి వెళ్లిన ప్రజలకు కాళ్లనొప్పులు రావడం మినహా మరో ప్రయోజనం లేదు.

సయ్యద్ ఇబ్రహీం నెల్లూరు

కె.జి.సత్యమూర్తి మరణం బాధాకరం!

పీపుల్స్‌వార్ పార్టీ వ్యవస్థాపకసభ్యుడు, విప్లవపాటకు పురుడుపోసిన వ్యక్తి, బహుజనుల సమస్యల పట్ల కొన్ని దశాబ్దాలుగా పోరాటాలు సాగిస్తున్న కె.జి. సత్యమూర్తి 17వతేది తుది శ్వాస విడవడం బాధాకరం. ఆయన పేద, దళిత, అణగారిన వర్గాల హక్కుల కోసం పాలకులపై, ప్రభుత్వాలపై నిర్విరామంగా పోరాటం చేసిన అంబేద్కర్ వారసుడు. పేద ప్రజలకు భూమి లేనిదే బతుకు లేదని పీడిత ప్రజలను చైతన్య పరచిన చైతన్య మూర్తి సత్యమూర్తి. అన్ని సామాజిక వర్గాల పేద ప్రజలకు ఆయన మరణం తీరని లోటు.

గాలి వేణు నెల్లూరు

సూర్య క్షిపణి

8వ పేజీ కొరవ

త్రిశూల్


తక్కువ దూరంలోని లక్ష్యాల కోసం ఉద్దేశించి త్రిశూల్ క్షిపణి తయారు చేశారు. దీని ప్రయాణ సామర్థ్యం కేవలం 9 కిలోమీటర్లు మాత్రమే. నావికాదళం కోసం దీన్ని తయారు చేశారు.

సూర్య

భారత శాస్త్రవేత్తలు కలలు కంటున్న అత్యంత ఆధునిక క్షిపణి సూర్య. ఇది ఇంకా పరిశోధన దశలోనే వుంది. 16వేల కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాల కోసం ఉద్దేశించినదిది. అంటే ప్రపంచంలోని ఏ మారు మూల ప్రదేశం మీద అయినా దాడి చేసే సామర్థ్యం దీని ద్వారా భారతదేశానికి లభిస్తుందన్న మాట.

పదరంగం -12

నిర్వహణ : బాబాజీ



అడ్డం

1. భూమి (2)
3. అలజడి (4)
5. స్త్రీ (3)
7. విరాటుని వంటవాడు పాండవులలో ఒకడు (4)
8. అటు నుంచి పన్ను (2)
9. స్వస్థత (2)
10. మౌర్యుని తల్లి (2)
12. ఒక కవితా ప్రక్రియ (3)
14. దాతృత్వం (4)
16. లఘువు కాని ఉపాధ్యాయుడు (3)
17. ఇది అందరూ పాటించాలి (1)
18. మోక్షకామి (4)
20. విరాటంలో విలన్ (4)
22. గడ్డ, కురుపు (2)
23. దేవుని ఏజెంట్ (3)
25. మంచి గతి కోసం (5)
28. ఫాల్గుణానికి ముందు మాసం (2)
29. అటు నుంచి సంపద (3)
30. ఇంగ్లీషులో నేను అడ్డం 17తో కలిస్తే తెలివికి మానం (1)
31. ఇంగ్లీషు 3 (1)
32. ఒక బ్రాహ్మణ తెగ (2)

నిలువు

1. రాయల ఆస్థాన కవి బృందం (6)
2. విపత్తు (3)
3. బియ్యపు నీళ్లు (5)
4. చేయి (3)
5. భూమాత (4)
6. చెట్టు (3)
11. సూర్యుడు (2)
12. నాగుల పండగ (6)
13. వాటర్ (2)
15. శరీరం (3)
19. అనాగరిక పూజలు (5)
21. క్రింద నుంచి ప్రథమా విభక్తి ప్రత్యయాలు (4)
24. పని లేకుండా తిరిగేవాడు (3)
25. దేవుని సమక్షం (3)
26. సుషుప్తి (2)
27. సమాజం (2)
33. దేవాలయంలో పతాకావిష్కరణ అమలు క్రింద నుంచి (5)

సమాధానాలు

పదరంగం -11

[1]శు	భ	[2]శు	క్ర	[3]వా	[4]రం		[5]ఢాం		[6]వా	న
భ		క్రు		[7]వి	పం	[8]చి		[9]క	రి	
[10]హ	రీ	దు				[11]గు	[12]వ్వ	ల	జం	[13]ట
చ			[14]అ	డ	వి	రా	ము	డు		క్క
[15]కం	[16]ట	[17]కం				కు			[18]వి	రి
	[19]మో	దు	గ	[20]పు	[21]వ్యు		[22]ఆ	రం	కా	
[23]త	టా	కం		[24]గు	పు	ను	లు		[25]రం	[26]గు
న			[27]గా	ను	గ		[28]గ	[29]ప		ణ
[30]యు	[31]వ	రా	జు		పెం		[32]డ్డ	గ	[33]ద	కం
[34]డు	కీ		[35]వా	దం	సం			[36]వా	స్తు	
	[37]లు	గు	క			[38]లా	గు	డు	రి	క్షా

సంక్షిప్త సింహపురి

పెద్దాసుపత్రిలో తిష్టవేసిన సమస్యలు!

నెల్లూరు పెద్దాసుపత్రిలో పలు సమస్యలు తిష్టవేసి వున్నాయని పౌర హక్కుల సంఘం నేత ఎల్లంకి వెంకటేశ్వర్లు చెప్పారు. 20వతేదీ పెద్దాసుపత్రిని సంఘనేతలు సందర్శించి అక్కడి సమస్యలు గుర్తించి మీడియాకు వెల్లడించారు. పెద్దాసుత్రిలో రోగులకు తాగునీరు అందుబాటులో లేదన్నారు. మరుగుదొడ్లు నిరుపయోగంగా వున్నాయని, జనరేటర్ ఉన్నా డీజిల్‌కు నిధులు లేవన్నారు. ఎక్స్‌రే యూనిట్ పని చేయడం లేదని, దాన్ని ఇంత వరకు మరమ్మత్తులు చేయించకపోవడం దారుణమన్నారు. ఉద్యోగుల కొరత వున్నా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. రోగులకు అందించే ఆహారం ప్రభుత్వ మెనూ ప్రకారం లేదన్నారు. ప్రభుత్వం పెద్దాస్పత్రిలో రోగుల అవసరాలు తీర్చను నిధులు విడుదల చేయకుంటే జిల్లా స్థాయిలో ఉద్యమిస్తామన్నారు. పెద్దాసుపత్రి పరిశీలనకు వెళ్లిన వారిలో మహబూబ్, సుబ్బయ్య, శివాజి, రమేష్, కేశవులు తదితరులున్నారు.

ప్రజాపథం ప్రచార ఆర్భాటమే!

ప్రజాపథం కార్యక్ర మంలో ప్రచార ఆర్భా టాలు తప్ప ప్రజాసమ స్యలు పరిష్కారం అయ్యే పరిస్థితి కనపడడం లేదని వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ జిల్లా కన్వీనర్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి విమర్శించారు. 20వతేదీ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ప్రజాపథం ప్రధాన ఉద్దేశ్యం ప్రజలకు తాగునీరు, ఉచిత విద్యుత్, 104, 108, రాజీవ్ ఆరోగ్యశ్రీ, మహిళలకు రుణాలు, రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ, గ్రామీణ ఉపాధిహామీ పథకాల నిర్వహణలో ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకొని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడమన్నారు. అయితే ఇందుకు భిన్నంగా గత రెండు నెలల నుంచి 104 సేవలు నిలిచిపోయాయని, అదేవిధంగా పేద ప్రజలకు అవసరమయ్యే 133 ప్రధాన వ్యాధులను ఆరోగ్యశ్రీ నుంచి తొలగించారని తెలిపారు. జిల్లాలో ఎక్కడా రైతాంగానికి ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వలేదన్నారు. రూరల్ ఎమ్మెల్యే వివేకానందరెడ్డి చికెన్... మటన్ కొట్టి, టీ కప్పులు కడిగితే ప్రజల సమస్యలు తెలుస్తాయా అని కాకాణి చమత్కరించారు. ఈ సమా వేశంలో అనిల్‌కుమార్ యాదవ్, వీరి చలపతి, అనిత తదితరులు పాల్గొ న్నారు.

ఆచరణకు టిఎస్సార్ వాగ్దానం!

తిక్కవరపు సుబ్బరామిరెడ్డి నెల్లూరు ఎస్2 థియేటర్ల ప్రారంభోత్స వానికి విచ్చేసిన సమయంలో నగరంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు ఎసి ఆడిటోరియం, ఆసుపత్రులలో రోగులకు సహాయకులుగా వచ్చేవారి కోసం వెయిటింగ్ హాళ్లు 10కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించి ఇస్తానని వాగ్దానం చేశారు. దీన్ని ఆయన నిలబెట్టుకోనున్నారని టిఎస్ఆర్ లలితా కళాపరిషత్ సెంట్రల్ కమిటీ సభ్యుడు డి.వరదారెడ్డి విలేకరుల సమావేశం పెట్టి మరీ చెప్పారు. కస్తూరిదేవి స్కూల్‌లో 8కోట్ల రూపాయలు వెచ్చించి ఆడిటోరియం నిర్మిస్తామన్నారు. దీన్ని ఒకటిన్నర సంవత్సరంలో నిర్మాణం పూర్తి చేస్తామని, పెద్దాసుపత్రి, జూబ్లీ హాస్పిటల్‌లో వెయిటింగ్ షెల్టర్ల నిర్మాణానికి రెండు కోట్ల రూపాయలు వెచ్చించి ఆరు నెలల్లో వీటిని పూర్తి చేసి ఇస్తామన్నారు. ఈ పథకాలకు శంకుస్థాపన మే 6వతేదీ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి రాజకీయ, సినీరంగానికి చెందిన ప్రముఖులు తరలివస్తారని వరదారెడ్డి చెప్పారు. ఈ సమావేశంలో కస్తూరి దేవి విద్యాలయం నిర్వాహకులు జె.వి.రెడ్డి పాల్గొన్నారు.


లాలిపాప్ ప్రారంభం



నెల్లూరు పొగతోట లోని ప్రభవలో వస్త్ర ప్రపంచంలో సుప్రసిద్ధ అన్నూస్ డిజైనర్ స్టూడియో వారి విస్తృత వస్త్రశ్రేణి లాలి పాప్ ఎక్స్‌క్లూజివ్ కిడ్స్ వేర్‌ను ఆర్డీఓ మాధవీలత ప్రారంభించారు. అనం తరం పిల్లలతో ఆర్డీఓ కాసేపు సంభాషించారు. లాలిపాప్ కిడ్స్‌వేర్స్‌లో పార్టీవేర్, కాజువల్స్, ఫార్మల్స్, వేసవికి అనుకూలమైన కాటన్ దుస్తులు అందుబాటులో లభిస్తాయి. ఈ కార్యక్రమంలో ప్రభవ నిర్వాహకురాలు చంద్రలత, డాక్టర్ లలిత, డాక్టర్ వినీత, లాలిపాప్ రీజనల్ మేనేజర్ గంగా ధర్ పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో మేటి విశ్వసాయి!

20వతేదీ విడుదలైన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాల్లో నెల్లూరు హరనాధపురంలోని విశ్వసాయి ఎడ్యుకేషన్ సొసైటీ జూనియర్ కళాశాల విద్యార్థులు మార్కుల మోత మోగించారు. ఈ వివరాలు కళాశాల ఛైర్మన్ డాక్టర్ ఎస్ సత్యనారాయణ వివరించారు. ఎంపిసి విభాగంలో సిహెచ్. అభినవ్ కుమార్ 465, ఆర్. నిశాంత్ 460, గౌతమ్ సాగర్ 459 మార్కులు సాధించారన్నారు. బైపిసి విభాగంలో అమృత 433, శ్రీకావ్య 432, కె.కృష్ణప్రసాద్ 431 మార్కులు కైవసం చేసుకొన్నారన్నారు. ఒకేఒక్క బ్రాంచ్‌తో ఈ అత్యుత్తమ ఫలితాలు సాధించామన్నారు. కళాశాల వైస్ ఛైర్మన్ జి.కృష్ణమోహన్ కూడా విద్యార్థుల అభినందన కార్యక్రమంలో పాల్గొ న్నారు.



రైతు లోకం

మల్చింగ్‌తో ఎన్నో ఉపయోగాలు!

జలవనరులు అంతరించిపోతున్న ప్రస్తుత తరుణంలో సాగునీటిని ఆదా చేయాల్సిన అవ సరం ఏర్పడింది. ఇందుకోసం రైతులు అనేక పద్ధతులు అనుసరిస్తున్నారు. వీటిలో బిందు సేద్యం ఒకటి. దీనికి మల్చింగ్‌ను కూడా జోడిస్తే మరిన్ని ఉపయోగాలు పొందవచ్చునని ఉద్యాన వన శాఖ అధికారులు సూచిస్తున్నారు.

మల్చింగ్ అంటే...

మొక్క చుట్టూ వ్యాపించి వున్న వేరు వ్యవస్థను ఏదైనా పదార్థంతో కప్పేదాన్ని మల్చింగ్ అంటారు. ఇందుకోసం సాధారణ రైతులు వరిపొట్టు, రంపపుపొట్టు, చెరకు పిప్పి, ఎండిన ఆకులు వాడుతుంటారు. వివిధ రకాలు, మందాలు, రంగులు కలిగిన ప్లాస్టిక్ షీట్లను వినియోగించటం మంచిది. మొక్క చుట్టూ మల్చింగ్ షీటును పరిస్తే నేలలోని తేమ ఆరిపోకుండా వుంటుంది. దీని ద్వారా 30-70 శాతం వరకూ నీటిని ఆదా చేయవచ్చు. మల్చింగ్ షీటు వల్ల కలుపు మొక్కల బెడద 85శాతం వరకూ తగ్గుతుంది. వర్షపు నీరు నేరుగా భూమిపైన పడి మట్టి కోతకు గురి కాకుండా మల్చింగ్ షీటు అడ్డుకుంటుంది. తద్వారా భూసారాన్ని పరిరక్షించుకోవచ్చు. సంప్రదాయ పద్ధతితో పోలిస్తే మల్చింగ్ షీటు పరచిన పొలంలో ఎరువుల్ని మొక్కలు పూర్తి స్థాయిలో వినియోగించుకుంటాయి. పారదర్శక మైన మల్చింగ్ షీట్లను వినియోగించిన పొలాల్లో సూర్యరశ్మి ధారాళంగా ప్రసరించి భూమిలో దాగి వుండే క్రిమికీటకాలు, తెగుళ్ల వ్యాప్తికి కారణమైన సూక్ష్మజీవులు నశిస్తాయి. ఈ షీట్లను వాడడం వలన టమోటా, మిరప పంటల్లో దిగుబడి 50శాతం వరకు పెరిగినట్లు శాస్త్రవేత్తలు కనుగొన్నారు.

వినియోగించే విధానం

సాగు చేసే పంట, మొక్కల మధ్య దూరాన్ని బట్టి మల్చింగ్ షీట్లను పరవాలి. మిరప, టమోటా, పుచ్చ వంటి పంటలు వేసే వారు ముందు 10 సెం.మీ ఎత్తులో బోదెలు తయారు చేసుకోవాలి. వాటి మధ్య డ్రిప్ లైన్‌ను ఏర్పాటు చేయాలి. సాధారణంగా కూర గాయ పంటలన్నింటికీ సింగిల్ డ్రిప్‌లైన్ సరి పోతుంది. డ్రిప్‌లైన్ పైన 25 లేదా 50 మైక్రాన్ల మల్చింగ్ షీట్లను పరిచి బోదెలు కింది భాగంలో మట్టితో కప్పాలి. డ్రిప్‌లైన్ ఇరువైపులా 15 సెంటీమీటర్ల దూరంలో రెండు అంగుళాల వ్యాసంతో రంధ్రాలు వేయాలి. వీటి మధ్య విత్త నాలు గానీ, మొక్కలుగానీ నాటాలి. విత్తనం మొలకెత్తే వరకు పూర్తిస్థాయిలో నీటిని అందిం చాలి. ఆ తర్వాత అవసరమైన మేరకు నీటిని వదలాలి. ఎకరాకు 10 నుంచి 15 వేల రూపా యలు ఖర్చవుతాయి. ఉద్యానవన శాఖ ద్వారా మల్చింగ్ షీట్లను రాయితీపై అందిస్తామని అధి కారులు తెలిపారు.

డాక్టర్ కె.జయచంద్రారెడ్డి,
ప్రాజెక్ట్ డైరెక్టర్, మైక్రో ఇరిగేషన్
నెల్లూరుజిల్లా.

Regn.No. : RN 1156 / 57 J/Nellore/008/12-14

అగ్ని ఐదుతో చైనా పొగరు దిగుతుంది!

ఆధునిక యుద్ధ గతిని నిర్ణయించేది క్షిపణులే. క్షిపణి అంటే ఒక రకం వాహనమని స్థూలంగా చెప్పవచ్చు. విమానం వంటి వాహనంగా దాన్ని చూడవచ్చు. దూరంలో వుండే గమ్యాలకు బాంబులను చేరవేయడం దాని పని. కొన్ని క్షిపణులు ఆ బాంబులతో పాటు మంటలలో మసై పోతాయి. కొన్ని మాత్రం పైలట్ లేని విమానాల వలె తమ పని పూర్తి చేసుకొని వెనక్కు తిరిగి వచ్చేస్తాయి. సైనికులు నేరుగా తమ శత్రువులతో తలపడే సాంప్రదాయ యుద్ధగతిని మొదటగా మార్చింది – విమానం. దాన్ని మరింత శక్తివంతం చేసింది – క్షిపణి. మన పురాణాలలో కూడా వీటి



టిప్పుసుల్తాన్ వాడిన ఫిరంగులలో పెట్టిన బాంబులు.

ప్రస్తావన వుంది. అర్జునుడు, అశ్వత్థామ వాడిన బ్రహ్మాస్త్రానికి, ఆధునిక క్షిపణులకు దగ్గరి పోలిక వుంది. పాశుపతాస్త్రం కూడా ఇటువంటిదే. కాని దానికి అణుబాంబుతో దగ్గరి సంబంధం వుంది. రామ రావణ యుద్ధంలో ఇంద్రజిత్ సైతం బ్రహ్మాస్త్రాన్ని ఉపయోగించాడు. ఆధునిక చరిత్రలో మొదటగా క్షిపణి తయారు చేసి వాడిన వాడు – టిప్పు సుల్తాన్. ఆయన ప్రయోగించిన క్షిపణులను ఇంగ్లాండ్‌కు తీసుకవెళ్లి, పరిశోధనలు చేసి, వాటికొక ఆధునిక రూపం ఇచ్చారు బ్రిటీష్ శాస్త్రవేత్తలు. అప్పటి నుంచి యుద్ధ పాటవంలో అణుశక్తితో పాటు, క్షిపణికి కూడా కీలక స్థానం ఏర్పడింది. క్షిపణి లేకుంటే – ఎంత పెద్ద అణుబాంబు కూడా దండగే. అందువల్ల ఆధునిక యుద్ధాలలో మొదటి స్థానం క్షిపణులకే ఇవ్వక తప్పదు.

ప్రపంచంలో మొదటి క్షిపణి కనుగొన్నవాడు మన టిప్పుసుల్తానే అయినప్పటికీ, ఆ తర్వాతి కాలంలో ఆ విషయంలో మనం చాలా చాలా వెనుకబడిపోయాము. 1958లో జవహర్‌లాల్ నెహ్రూ భారత సైన్యానికి క్షిపణుల అవసరం గుర్తించాడు. స్పెషల్ వెపన్స్ డెవలప్‌మెంట్ టీం అనే బృందాన్ని అందుకోసం నియోగించాడు. అయితే ఆనాటి ఆర్థిక పరిస్థితులు సహకరించక పోవడంతో, 1970 వరకు ఒక్క అడుగు ముందుకు పడలేదు. ఇంది రమ్మ చొరవ చూపి, స్వదేశంలో పరిశోధనలు జరిపి, వీటిని తయారు చేసుకోవాలంటే ఏళ్ల పూళ్ల పడుతుందనే భావనతో, ఫ్రాన్స్ సాంకేతిక సహకారం ఆర్థించారు. వారు యుద్ధ ట్యాంకులను నిరోధించే క్షిపణుల తయారీకి మాత్రమే మనతో సహకరించడానికి ముందుకు వచ్చారు. దానికి సమాంతరంగా ఇందిరమ్మ ఆధునిక క్షిపణుల తయారీకి ప్రాజెక్ట్ వైలెంట్, ప్రాజెక్ట్ డెవిల్ అనే రెండు బాధ్యతలను డిఆర్‌డిఎల్‌కు అప్ప చెప్పారు. అయితే ఈ రెండు ప్రయత్నాలూ ఫలించలేదు. తిరిగి 1980లో ఇందిరమ్మ ఈ బాధ్యతను అబ్దుల్ కలాంకు అప్ప చెప్పారు. ఆయన అప్పటికే ఎస్‌ఎల్‌వి3 రాకెట్ తయారీలో



పాలుపంచుకొని, తన సమర్థతను రుజువు చేసుకొని వున్నారు. ఆయన ఐదు రకాల క్షిపణుల తయారీకి పరిశోధనలు ప్రారంభించారు. మొదటిది నేల మీద నుంచి ఆకాశానికి ప్రయోగించేది. ఇదే తర హాలో మరింత దూరం ప్రయాణించగలిగేది. యుద్ధ ట్యాంకులపై వాడేది. నేల మీద నుంచి నేల మీది లక్ష్యాలనే గురి పెట్టగల్గేది. ఆ తరహాలోనే దూరం వెళ్లగలిగేది. ఈ ప్రయోగాలలో ఎన్నో వైఫల్యాలు ఎదురైనాయి. అమెరికా, ఐరోపా దేశాలు మన పరిశోధనలకు అడుగడుగునా అడ్డు తగిలారు. ప్రపంచంలో ఎవరు కూడా సాంకేతిక సహకారం అందించకుండా నిరోధించారు. అయినా మన శాస్త్రవేత్తలు నిరుత్సాహం చెందలేదు. ఎంతో శ్రమించి క్షిపణి పరిజ్ఞానంలో భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రభాగాన నిలిపారు.

భారతదేశం మొదటగా తయారు చేసిన క్షిపణి – పృథ్వి. దీని ప్రయాణ సామర్థ్యం 150 కిలోమీటర్లు మాత్రమే. 1988లో దీన్ని అన్ని పరీక్షల తర్వాత సైన్యానికి అందజేశారు. ఆ తర్వాత ఎనిమిదేళ్ల పాటు చేసిన పరిశోధనల ఫలితంగా 1996లో పృథ్వి–2 తయారైంది. దాని దూరం – 350 కిలోమీటర్లు. ఆ తర్వాత మూడేళ్లకే అగ్ని సిద్ధమైంది. దాని సామర్థ్యం – రెండు నుంచి మూడు వేల కిలోమీటర్ల దూర ప్రయాణం. ఇప్పుడు కొత్తగా ప్రయోగించిన అగ్ని–5 అత్యంత శక్తివంతమైనది. ఐదు వేల కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను కొద్ది నిముషాల వ్యవధిలో చేరుకోగల సామర్థ్యం దానికి వుంది. ప్రపంచంలో ఈ తరహా సాంకేతిక పరిజ్ఞానం కల్గిన దేశాలు – అమెరికా, రష్యా, చైనా, ఫ్రాన్స్‌లు మాత్రమే. వాటి సరసన ఇప్పుడు భారతదేశం చేరుకోవడం యావత్ భారత జాతి గర్వపడదగిన విజయం.

అసలెందుకు ఈ క్షిపణులు?

క్షిపణి పరిశోధన, పరీక్ష, తయారీ వంటివన్నీ చాలా ఖరీదుతో కూడుకొన్న అంశాలు. కానీ ఆధునిక యుద్ధాలలో గెలవాలంటే క్షిపణులు తప్పనిసరి. అందువల్లనే ఆకలి చావులతో ఏటా కొన్ని వేల మంది మరణించే ఉత్తరకొరియా వంటి పేద దేశాలు కూడా క్షిపణుల తయారీకి అగ్ర ప్రాధాన్యత ఇస్తున్నాయి. అమెరికా, రష్యా, చైనాల సంగతి చెప్పనే అవసరం లేదు. ఉన్న చోట నుంచి కదలకుండా, ఎంతో దూరంలో వుండే శత్రుదేశ భూభాగాలను, కీలక స్థావరాలను, నగరాలను భస్మీపటలం చేయాలంటే క్షిపణి ఒక్కటే ఆధారం. అందువల్లనే వాటి కంత ప్రాధాన్యత.




అత్యాధునిక అగ్ని క్షిపణి.

చైనా భయం

మనకు చైనా భయం ఎక్కువ. ఆ కమ్యూనిస్టు దేశం వద్ద అత్యంత ఆధునిక క్షిపణులున్నాయి. దాదాపు 16వేల కిలోమీటర్ల దూరం ప్రయాణం చేయగల డిఎఫ్–31 అనే రకం క్షిపణి వారి వద్ద వుంది. దానితో సుదూరంలోని అమెరికా నగరాల

కొరవ 8వ పేజీలో

తొలిసృష్టికర్త - టిప్పుసుల్తాన్!



ప్రపంచంలో మొట్టమొదటిసారిగా క్షిపణి తయారీ పరిజ్ఞానాన్ని కనుగొన్న మేధావి – టిప్పుసుల్తాన్. వాటికాయన మైసూర్ రాకెట్లనే పేరు పెట్టాడు. 1780 సెప్టెంబర్ 10తేది, పొల్లిలూర్ యుద్ధంలో బ్రిటీష్ సేనల మీద రాకెట్ల వర్షం కురిపించాడు టిప్పుసుల్తాన్. నింగి నుంచి రాలే నిప్పుల బంతుల వంటి ఆ రాకెట్లను చూసి బ్రిటీష్ సేనలు కలవర పడిపోయాయి. ఆవేమిటో వారికి అర్థం కాలేదు. అర్థం చేసుకొనే లోపలే వందలాది బ్రిటీష్ సైనికులు మలమల మాడిపోయారు. ఆ యుద్ధంలో టిప్పుసుల్తాన్ 3980 మంది బ్రిటీష్ సైనికులను తన బందీలుగా పట్టుకొన్నాడు. 1792లో జరిగిన శ్రీరంగ పట్టణ యుద్ధంలో టిప్పు సుల్తాన్ మరింత ఆధునీకరించిన రాకెట్లను ప్రయోగించాడు. అందుకోసం పొడవైన ఇనుపగొట్టం, దాని ముందు భాగంలో రాగితో తయారుచేసిన ఫ్యాన్ వంటి ప్రొపెల్లర్‌ను వాడాడు. ఆ పంకా వేగం ఈనాటి క్షిపణులతో సమానంగా వుండడం విచిత్రం. శాస్త్రవిజ్ఞానం అణువంత కూడా అభివృద్ధి చెందని రోజులలో, ఆధునిక మిస్సైల్ శాస్త్రవేత్తలకు కూడా పూర్తిగా అర్థం కాని సాంకేతిక పరిజ్ఞానం టిప్పుసుల్తాన్ ఎట్లా అభివృద్ధి చేశాడన్నది చరిత్రలో ఒక మిస్టరీగా మిగిలిపోయింది. ఆయన గతించిన తర్వాత మరే భారతీయ చక్రవర్తులూ ఆ పరిజ్ఞానాన్ని పదిలం చేసే ప్రయత్నం చేయలేదు. టిప్పుతో మొదలైన భారతీయ శాస్త్ర ప్రగతి, టిప్పుతోనే అంతమై పోయింది. ఈ రోజుకీ ప్రపంచంలోని ప్రతి క్షిపణి శాస్త్రవేత్తా, టిప్పుసుల్తాన్‌ను రాకెట్ బ్రహ్మగా ఆరాధిస్తున్నారు.

అయితే బ్రిటీష్ సేనాధిపతులు మాత్రం దీని గొప్పదనాన్ని గుర్తించి, తమకు దొరికిన కొన్ని రాకెట్లను ఇంగ్లాండ్‌కు పంపారు. అక్కడ వీటిపై లోతైన పరిశోధనలు జరిగాయి. విలియం కాంగ్రెవి అనే బ్రిటీష్ శాస్త్రవేత్త టిప్పుసుల్తాన్ రాకెట్ల సాంకేతికతను కాపీ కొట్టి, తమ దేశంలో రాకెట్ల తయారీ చేపట్టాడు. వాటిని కాంగ్రూవ్ రాకెట్లని పిలిచేవారు. చరిత్రాత్మకమైన ఫ్రెంచ్ యుద్ధంలో ఈ రాకెట్లను ప్రయోగించి, నెపోలియన్ చక్రవర్తిని హతమార్చాయి బ్రిటీష్ సేనలు. భారతదేశంలో బ్రిటీష్ దురాక్రమణను నిరోధించడానికి టిప్పుసుల్తాన్ తన మేధస్సుతో కనిపెట్టిన సాంకేతిక పరిజ్ఞానం, విచిత్రంగా అదే బ్రిటీష్ సేనలు ప్రపంచ ఆధిపత్యాన్ని సాధించడానికి ఉపకరించాయి. చరిత్రలో అతి పెద్ద విషాదం ఇది.

Imported & Indian Furniture
మా ప్రత్యేకత
అమ్మ ఫర్నిచర్ మాల్
మినీబైపాస్‌రోడ్, నెల్లూరు.
ఆదివారం కూడా షాపు తెరవబడును.



Edited, Printed and Published by N. Dolendra Prasad. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore. E-mail : jaminryot@yahoo.com